REGD. NO. A. 40 ఏడి ప్రతి 12 నయాపైసలు 21-2-58 శుక్రవారం

ఆంధ్రభూమి

సంపుటి 30 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 8

ఆంధ్రభావతరంగాలు

రాజ్యసభ సభ్యత్వాలు

అప్పుడు పత్రికకు - ఇప్పుడు ప్రభకు

ఆంధ్రపత్రిక సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారిని రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించింది అఖిలభారత కాంగ్రెస్ సంఘం. ఆంధ్రకాంగ్రెస్ సూచన మేరకు యీ నిర్ణయం జరిగివుంటుంది. అయితే ఆంధ్ర కాంగ్రెస్ మాత్రం ఎందువల్లనో యీ అభ్యర్థుల నిర్ణయ విషయాన్ని రహస్యంగా వుంచింది. కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపబడడమంటే, రాజ్యసభకు ఎన్నుకోబడినట్లే భావించవచ్చు. పత్రికా రచయితగా పార్లమెంటరీ రాజకీయాలలోకి పోతున్న శ్రీ నార్లను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

కొంతకాలం ఆంధ్ర పత్రికాధిపతి శ్రీ శంభుప్రసాద్ గారు రాజ్యసభ సభ్యులుగా వున్నారు. కాని తర్వాత అందరూ పాతవారినేవుంచి వారినిమాత్రం సెలక్టుచేయలేదు ఆంధ్రకాంగ్రెస్ సంఘం. ఇప్పుడు నార్ల గారిని నిర్ణయించింది. ఏ పత్రికా రచయిత యీ అధికారవర్గాలకు భృత్యాను భృత్యులుగా వుంటారో, వారికి యీపదవి లభించడం జరుగుతున్నది. దీనిని పత్రికా రచయితలమీద ఒక ఎరగా ప్రయోగిస్తున్నది అధికారవర్గం. పదవికోరకు అధికారవర్గాన్ని అక్షరాల అనుసరిస్తున్నారని ఆరోపించలేముగాని, దిన పత్రికల పాఠకులుమాత్రం ఆ విధంగా అభిప్రాయపడుటకు అవకాశం కలుగుతున్నది. రాజ్యాధినేతలుగా గద్దెక్కించి దింపగల శక్తిగలిగిన పత్రికా సంపాదకులకు రాజ్యసభ సభ్యత్వాలు ప్రలోభాన్ని కల్గించేవని మేమనుకోము. సంజీవరెడ్డిగారు ఆ నాడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడగుటకు, జనరల్ ఎన్నికల ప్రచారతరహాలో, ఆంధ్రపత్రిక అవిరతంగా, అఖండంగా, అసాధారణంగా, అనుపమానంగా కృషిచేసింది. వేడు అదే సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి కావడాన్ని ఆంధ్రపత్రిక స్వవిషయంగా మాచుకున్నది. ఆ సందర్భంలో శ్రీ శంభుప్రసాద్ గారికి, ఈ సందర్భంలో శ్రీ నార్లగారికి రాజ్యసభ సభ్యత్వం వచ్చింది. ఇదే ప్రజల అపోహకు కారణం. ఇది రాష్ట్ర రాజకీయాలకుగాని, పత్రికా ప్రపంచానికిగాని ప్రతిష్టకూర్చేవిషయంగాదు.

శ్రీ నార్ల రాజ్యసభ సభ్యత్వానికి అనర్హులనిగాని, వారికి పదవి ఇవ్వకూడదనిగాని మా అభిప్రాయంగాదు. పార్లమెంటుకు పోయే ఎంతోమందికంటే ఆ శ్రేష్టులు మెరుగుగా వుంటుంది నార్లవారి వ్యక్తిత్వం. కార్టూనిస్టు ప్రతిభావంతుడైన పత్రికా రచయిత పార్లమెంటులో ప్రాతినిధ్యముండడం, తెలుగుపత్రికా రచయితలందరికీ సంతోషదాయకమైనది. ఈ దృష్టితో నార్లవారి అభ్యర్థిత్వాన్ని మేము సమర్థిస్తున్నాము. వారిని అభినందిస్తున్నాము.

అయితే కలుషితమైపోతున్న ఆంధ్రరాజకీయాలలో, ప్రజలమీద పలుకుబడిగల తెలుగు దినపత్రికల పాత్ర మరింత వుదాత్తంగా, మహోన్నతంగా, నిష్పాక్షికంగా వుండాలనేది ప్రజల అభిప్రాయం. దానిని యిక్కడ పత్రికా వినింపజేస్తున్నాము.

* * *

రాజ్యసభకు సెలక్టు చేయబడిన నలుగురిలో యిద్దరుమాత్రమే తెలుగుదేశానికి చెందినవారు. తక్కిన యిరువురిలో సీతమ్మ హైదరాబాదులోవున్న పంజాబు కాంది శీకురాలని, క్యామ్యూలు ఢిల్లీ నివాసి అని తెలుస్తున్నది. క్యామ్యూలు పాతవాడే.

ఇక డాక్టరు యం. చెన్నారెడ్డిగారికి ముఖ్యుడైన యస్. చెన్నారెడ్డిగారికి యివ్వక తప్పలేదు.

* * *

రాజ్యసభకు అభ్యర్థుల నిర్ణయం జరిగిపోయింది కాబట్టి, యిక శ్రీ గోపాలరెడ్డిగారు మంత్రివర్గంనుండి పోయేపర్యంత్రం వుండదని మనం వూహించవచ్చునేమో?

* * *

—కొంప 12వ పేజీలో



అమెరికా వుపగ్రహము

జూపిటర్-సి రాకెట్‌తో భూమినుండి అంతరిక్షంలోకి పంపబడటం యాచిత్రంలో చూడవచ్చును. '1958 ఆల్ఫా' పాడవు 80 అంగుళాలు; వర్తులాకారం 6అంగుళాలు; బరువు 30.8 పౌ.

హైదరాబాద్ లేఖ

* * * మా విలేకరి * * *

ప్రజలలో, కాంగ్రెస్ కార్యకర్తల్లో రాష్ట్ర ప్రభుత్వప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతిన్నది

ప్రజల్లోను, కాంగ్రెసు కార్యకర్తల్లోను, రాష్ట్రప్రభుత్వ ప్రతిష్ఠ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నదని తెలుసుకొనడానికి, హైదరాబాదు నగరంవిడిచి, తెలంగాణాలో, కొద్ది మైళ్ళు ఎటుపోయినా చాలు. ప్రభుత్వ యంత్రాంగంపట్లను అసంతృప్తి హెచ్చుగా కాంగ్రెసు కార్యకర్తల్లోనే కనపడుతుంది. అన్ని ముఖ్యాలకు చెందిన వారిలోకూడా ఇలాంటిభావం కనపడుతున్నది. మంత్రులకు, వారి అడుగులకు మడుగులొత్తే స్థానిక నాయకులకు, కార్యకర్తలంటే చులకనభావం, నిర్లక్ష్యం హెచ్చడం, ప్రైగా ఏఐసీసీ సభ్యులు మాట్లాడినా, తమ విధానాలను, ప్రభుత్వోద్యోగులను కొనియాడడం, అంతేకాక, ఎవరైనా ఇద్దరు మంత్రులు ఒకే వేదికపైకి రావడం తటస్థిస్తే, విపరీతంగా పరస్పరం భూషించుకోవడం, మన మంత్రులకు పరిపాటై పోయింది. ఇదిచూసిన కార్యకర్తల్లో అసంతృప్తి పేరుకడం ఆశ్చర్యకరంకాదు. కాని

—కొరవ 7.వ పేజీలో

నెల్లూరు, రాయలసీమ పట్టభద్రులకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరుగనున్న ఎన్నికలలో నెల్లూరు, రాయలసీమ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంనుండి పోటీచేయవలెనని అభిప్రాయపడుచున్నాను. ఏ నియోజకవర్గపు ఓటర్లు అందరు సహకరించి, గెలిపించి, పట్టాభిషేక చేయుటకు తగు అవకాశము కల్పించాలని హృదయపూర్వకముగా మనవిచేస్తున్నాను.

ఇట్లు,

కోట, నెల్లూరు జిల్లా

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి,
బి. ఏ., బి. యల్.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిముసములలో గుణము.
24 డోసుల సీసా రు. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో - తుని.
పశ్చిమగోదావరి జిల్లా.

కాకినాడ ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. S. 395 of 53. E. P. 254 of 54

మెర్ల బుల్లిరామన్న —వాది.

కంచుస్తంభం వెంకట్రామయ్య వగైరా—ప్రతివాదులు

ఈ నెంబరు బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాదులు తాలూకు స్థిరాస్తి వేలంనిమిత్తం దరఖాస్తుచేయగా పై కోర్టువారు 4-3-58 తేదీకి వాయిదా వేసినారు. సదరుతేది పగలు 10 గంటలకు హాజరయి యిస్తిహారు షరత్తులకు లోబడ్డి పాడుకొనవచ్చును. పంజాయిషీలు వాదివకీలుగారి ఆఫీసులో పొందగలరు.

(1) షెడ్యూలు:- కాకినాడ రిజిస్ట్రారులో చేరిన కాకినాడ గ్రామం తా॥ 1-వ వార్డుకు చేరిన నివేశనస్థలంకు హద్దులు:- సర్వే నెం. 18 పూరా 1159 చదరపు గజములకు హద్దులు:- [తూ] ప్రభాకర రోడ్డు [ద] థమిడిపాటి రామమూర్తిగారి స్థలం [ప] పంగోడిగూడెం రాజాగారి కాంపౌండుగోడ [ఉ] శివాలయం వీధి. సదరు హద్దుల మధ్య స్థలములో 1159 చదరపు గజముల స్థలమున్ను అందులోని డాబాయున్నూ వంటషెడ్డు వగైరాలు సహా.

(2) కాకినాడ రిజిస్ట్రారులో చేరిన మంతేరు గ్రామం తాలూకు గవర్నమెంటు జిరాయితీ పల్లం సర్వే నెం. 148 రు యం. 42-85 ట్లులో దక్షిణం యం. 8-50 ట్లు, ఉత్తరం వైపు యం. 34-15 ట్లులో ప్రతివాదుల తాలూకు అనిర్దిష్టమైన మూడవవంతు యం. 11-38¼ ట్లు భూమిన్ని అందు నానావిధ ఫలవృక్షములతో సహా. 9-9-50 తేదిన ముత్తా మహాలక్ష్మమ్మగారు వగైరాలకు రూ. 30000/- లు వున్నూ, 11-11-50 తేదిన యీ వాదిగారికి రూ. 6000/-లున్నూ, 5-1-51 తేదిన మారిన నూకరమ్మగారికి రూ. 18,000/- లకు యీ క్వైటలుల్ మార్టిగేజిన్నీ 20-12-54 తేదిన రూ. 8000/- లకు డిటో వారికి అగ్రిమెంటు దర్శనున్నూ యీ నెంబరు 1-వ ప్రతివాది ఐన కొమ్మిరెడ్డి రామకృష్ణారావు వగైరాలు వ్రాయించి యిచ్చిన ఆస్వాధీనపు దస్తావేజుల బాకీలకులోబర్చి సర్కారుపాట రు. 1000/-

—రాచకొండ వెంకటేశ్వర్లు—వాది వకీలు.

గురజాల డి॥ ము॥ కోర్టులో

S. C. 274/57 E. P. 465/57

గాను పెదకోటిరెడ్డి —వాది D. H.

చపలం హనుమంతు —ప్రతివాది J. D.

ప్రతివాది తాలూకు పై నంబరు డిక్రీబాకీకి 3-3-58 తేదీన వేలం కావలసిన స్థిరాస్తి వివరం.

గుంటూరు డిస్ట్రిక్టు, పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రారులో చేరిన కుబాదుపురం శివారు కోటనెమలిపురి గ్రామములోని ప్రతివాదిగా॥ స్థిరాస్థి వివరము. నివేశనపు లోగిలి స్థలముకు హద్దులు:- [తూ] బజారు 13 గజములు, [ద] బత్తుల మునలయ్య, కావా సామియేలు లోగిలి స్థలం 22 గజములు, [ప] పాపాబత్తుని చినగురవయ్య లోగిలి స్థలం 13 గజములు, [ఉ] చపలం చెట్టప్ప లోగిలి స్థలం 22 గజములు. యిందులోని 1 దూలముమిద్దె 2 దూలములతో కట్టబడిన పూరికొట్టం 1 చుట్టుపూరి యిల్లు 2 ద్వారబంధములు 1 తలుపు 1 మొఖ గం. మిద్దెకు అంటియున్న కర్ణీలు చుట్టుగోడలు కాళీ స్థలం కప్పు కప్పు యావత్తుకెట్ట సామానుతో సహా. కోర్టువారి మదింపు రు. 200/-

—కందుల కోటరెడ్డిగారు - D. H. వకీలు.



(గతసంచిక తరువాయి)

"ఓ రామచంద్రా! తొల్లి దుందుభి యను రక్కసుఁడు మహిషరూపంబు దాల్చి వేయి ఏనుంగుల బలము కలవాఁడై గర్వము చే మదించియుండెను. వాఁడు బ్రహ్మ వలన పెక్కువరములఁబడసి తనతో ఎదిరింపఁగల్గిన వాఁడు లేఁడను పొగరుతో, సముద్రునిఁజూచి తనతో యుద్ధము నకు రమ్మని పిలిచెను. మృత్యుదేవత తలుపుచున్న దుందుభినిఁ జూచి సాగరుఁడు, "నేను నీతో యుద్ధము చేయుటకు సరిసమానుఁడనుకాను. నీతోఁ దంగయ్యంబు సేయఁజాలినవాఁడు హిమవంతుఁ డను పర్వతరాజు. నీవు వానికడకుఁబొమ్ము. నన్ను విడిచిపెట్టుము." అని చెప్పఁగా, దుందుభి సముద్రుఁడు తనకు భయపడెనని తలఁచి ధనస్సునుండి జారిన బాణముపగిది తివ్వున లంఘించి హిమవత్పర్వత ప్రాంతమునకు చేరి పర్వతమునందలి బాలనెల్ల తన కొమ్ములతో పెళ్ళగించి విరఁజిమ్ముచుండెను. అప్పుడు హిమవంతుఁడు ఆ అసురునిఁజూచి, "ఓయీ! దుందుభీ! నన్నెందులకు బాధించెదవు? నేను యుద్ధమున నేర్పరివాఁడను కాను. నేను మునిజనుల స్థావరమై శాంతముగా జీవించుచున్నాను." అని చెప్పఁగా దుందుభి హిమవంతుని మాటలవిని, "అట్లయిన నాతోఁ గయ్యమునకు వచ్చువాని నెవనినైనను జూపింపుము. నేను ఈదినము సమరమునకు సిద్ధముగానున్నాను." అని అడుగఁగా పర్వతరాజు వానికి, "నీతో సమరమునకు సమానమైన వాఁడు వాలి యను వానరేంద్రుఁడు దక్షిణపు దిశయందు కిష్కింధా పట్టణము నేలుచున్నాఁడు. గొప్ప శూరుఁడు; యుద్ధమున నేర్పరి. అతఁడు తనతండ్రి దేవేంద్రునితో సాటియైనవాఁడు. నీతో ద్వంద్వయుద్ధము సేయఁగలఁడు. కాన నీవు పోరు గోరుదువేని వానికడకుఁబొమ్ము" అని తెలిపెను.

అంత దుందుభి మహిషరూపముతో హుటాహుటి కిష్కింధాపట్టణమును జొచ్చి పురద్వారముచేరి దాపుననున్న చెట్లను విఱచుచు, గిట్టలచే భూమిని అదరఁదన్నుచు, నా ద్వారమును కొమ్ములతోఁ గోరాడి విఱుగఁ గొట్టి దుందుభివాద్యముకైవడి భేట్టిదంపుఱంకె వేసెను. అంతిపురమున విశ్రాంతి తీసికొనుచున్న వాలి యీ ఱంకె విని తన కాంతలతో కూడ వెలుపలికివచ్చి ఆ అసురునిఁజూచి, "ఓయీ! ఏల నీవు నా పురద్వారముకడ కేతెంచి అఱచుచున్నావు? నీవు మహిషరూపము దాల్చిన దుందుభివిగదా! నీకు ప్రాణములపై ఆశయున్న పోయిరమ్ము" అని దర్పముగా చెప్పెను. దుందుభి వాలి పలుకులువిని కోపముతో కెంజాయ కన్నులుచేసి, "ఓ శూరుఁడా! నీ ప్రియకాంతలకడ నీవు ప్రగల్భములాడుట గొప్పకాదు. రమ్ము. నాతోడ యుద్ధముచేసి నీబలము చూపింపుము. నీవు గర్వమున గ్రోలి యిప్పుడు కైపులో నుంటివి కావోలు. అట్లయిన నేను పోరుటకు తెల్లవారువఱకు వేచియుండెదను. ఏలనగ మద్యమును గ్రోలి కైపులో నున్నవానిని, ఏమఱుపాటుతో నున్నవానిని, నిదురించుచున్నవానిని, నిరాయుధుఁడైనవానిని, కామసుఖములో తేలియాడుచున్నవానిని, శత్రువు సంహరింపరాదు. ఎవఁడట్లు తెలియక చంపునో వాఁడు శిశుహత్య గావించినవాఁడగును. కాన నీవు ఈ రాత్రి అంతయు నీ ప్రియకాంతలతోఁ గూడి సంతోషమున నోలలాడి, నీ బంధుజనమునకు, మిత్రులకు నీ కడపటి వీడ్కోలు చెప్పి, నీసాటియైనవానికి పట్టాభిషేకముచేసి ప్రాతఃకాలమున నా కడకురమ్ము. నీ పొగరడంచెదను." అని సగర్వముగా పలికెను.

దుందుభి మాటలకు వాలి వికటాట్టహాసముగావించి తనకడనున్న స్త్రీలను లోనకు పంపి, "ఓ అసురుఁడా! నేను మత్తులో నున్నానని తలంపకుము. నీవు సమరమునకు వెలువ నేని ఇప్పుడే యుద్ధమునకు రమ్ము. ఇదియే మంచితరుణము" అనిచెప్పి తన తండ్రి దేవేంద్రుఁడొసఁగిన కాంచనమాలను కంఠమున ధరించి పరిమర్దనుఁడై వాలి దుందుభి వాలము పట్టుకొని గిరగిర త్రిప్పి నేలఁగొట్టెను.

పరాక్రమ పరీక్ష

దుందుభి నేలఁబడి రక్తము గ్రక్కుచు మఱల కొంతతడవకు లేచి వాలిపై కుఱికెను. ఇరువురు జయముగోరి గొప్పపోరు సల్పిరి. కొంతసేపటికి రాక్షసుఁడు డస్సెను. అదనుజూచి వాలి దుందుభిని నేలఁగొట్టెను. మహాకాయము కలిగిన దుందుభి క్రిందఁబడి విలవిల తన్నుకొని ప్రాణములఁగోలుఁగెను. అట్లు చచ్చిపడియున్న దున్నపోతు కళేబరమును వాలి సునాయాసముగా పైకెత్తి యోజనదూరము పడునట్లు విసరికొట్టెను. అట్లు తివ్వున విసరివేయఁబడిన దుందుభి శరీరమునుండి రక్తబిందువులు గాలికెగిరి మతంగమహాముని యాశ్రమమునఁబడెను. యీ నెత్తుటి చుక్కలను గాంచి అత్యంత కోపోద్దీపితుఁడై ఆట్టిదుష్కృత్యము నొనర్చిన మూర్ఖుఁడు ఎవఁడాయని దివ్యదృష్టితో చూచెను. వెంటనే మహర్షి వాలి గర్వముచే మృతకళేబరమును విసిరి తన పవిత్ర పరిసరమును అపరిశుద్ధము చేసెనని ఎఱింగినవాఁడై "వానరుఁడైన వాలి నా ఈ ఆశ్రమ ప్రదేశములోనికి పొలిమేర దాఁటి అడుగిడెనేని తప్పక మరణమునొందును" అని కఠినముగా శపించెను. ఓ రామచంద్రా! అందువలననే నా మిత్రులు నేను ఈ పరిసరమున సురక్షితముగా జీవింపఁగలిగితిమి. శాపము తెలుసుకొని వాలి యిందు కాలిడుటకు పూనుకొనఁడు. రామా! అదిగో, ఆ ఎదుట వున్నదే వాలి గర్వముచే విసిరివేయఁబడిన దుందుభి కళేబరపు ఎముకలగుట్ట. రామా! ఈ ఏడు మద్దిచెట్లను చూడుము. వాలి ఈచెట్లను పట్టుకొని ఒక్కసారి ఊపి వాని ఆకులన్నియు క్షణకాలములో రాల్చివేయును. ఆతఁడు చెట్లులో నుండి దూలిపోవునట్లు బాణము వేయఁగలఁడు. అంత శక్తిసామర్థ్యము గలిగిన వాలిని నీ వెట్లు ఉదముట్టింతువో తెలియకున్నది." అని సుగ్రీవుఁడు తన మనసులోని అనుమానమును సూటిగా చెప్పివేసెను.

సుగ్రీవుని పలుకులువిని లక్ష్మణుఁడు నవ్వుచు, "సుగ్రీవా! అట్టివ రాముఁడు ఎట్టి కార్యముచేసి నిరూపించిన వాలిని వధింపఁగలఁడని నీవు నమ్ముదువు?" అని అడుగఁగా సుగ్రీవుఁడు వెంటనే ఇట్లనియెను, "నేను శ్రీరాముని పరాక్రమమును అలక్ష్యము చేయుటలేదు. రాముని మగటిమిని ఎఱుంగుదునుగాని సమక్షమున చూచియుండలేదు. కాని వాలి యాగడంపుఁబనులను ప్రత్యక్షముగా చూచియున్నవాఁడ నగుటచే వాని తలఁచుకొనిన నాకు భయముచే వణఁకుపుట్టును. కనుక రాముఁడు తనశక్తిని నిరూపించిన నేను ధైర్యముగా నుండఁగలను. వాలి ఈ ఏడు మద్దిచెట్టులలో నొక్కొక్కదానిని ఒక్క బాణపుదెబ్బతో నాబాణము చెట్టు ప్రాఁకినదము దూలిపోవునట్లు పెక్కుమాఱులు కొట్టెను. అట్లే రాముఁడు ఒక్క బాణముచే ఒక్కచెట్టువదము బాణము దూసిపోవునట్లు కొట్టునేని, ఈ దుందుభి మృతకళేబరమును నొక్కపాదముతో నెత్తి ఎనిమిదివందల మూరల దూరము పడునట్లు విసిరి కొట్టునేని రాముఁడు వాలిని వధింపఁగలఁడని నేను నమ్మెదను" అని నిస్సంకోచముగా చెప్పెను. అంత పరంతపుఁడైన రాముఁడు మందస్మితవదనముతో సుగ్రీవుని సందియమును బాపుటకు మహిషము బొమికెల రాశిని నవలీలగా తన కాలి బొట్టనవ్రేలితో నెత్తి పదియోజనముల దవ్వునఁబడునట్లు విరఁజిమ్మెను.

కాని సుగ్రీవుఁడు ఆ కార్యములోదనే తృప్తిచెందక రామునిఁగాంచి, "మా అన్న ఈ కళేబరమును ఎగురఁగొట్టినప్పుడు రక్తమాంసములతోనిండి చాల బరువైయుండినది. ఇప్పుడది పూర్తిగా చివికిపోయి ఎండుకొనగా ఎండి కసవు పోఁచవలె తేలికైయున్నది. కాన రామా! ఒక్క మద్దిచెట్టు నొక్క బాణముతో చీల్చుచేసి నీ సామర్థ్యము స్పష్టమగును" అని చెప్పఁగా శ్రీరాముఁడు వింట బాణమునుపూన్చి ఆకర్ణాంతము నీడ్చి సుగ్రీవుఁడు గుర్తించిన మద్దిచెట్టున కేసెను. ఆ తూపురము తివ్వునపోయి సుగ్రీవుఁడు చూపిన మద్దిచెట్టుచేకాక దాని వరుసనున్న మఱి యాఱుచెట్లను చీల్చివేసెను. అట్లు ఏడు మద్దిచెట్లను క్షణకాలములో పెకలించి పసిండిబాణము, పుడమినిఁజొచ్చి మఱల వేగముగావచ్చి తన యునికిపట్టగు రాముని అమ్ములపొది చేరెను. రాముఁడొనర్చిన ఘనకార్యమునకు సుగ్రీవుని మనంబున అద్భుతాశ్చర్యములు పెనఁగొనఁగా మిక్కిలి సంతోషముతో రామునికి సాష్టాంగప్రణామ మాచరించి, "ఓ రామా! నీ ప్రతాపమును కన్నులారఁగాంచితిని. ఇంద్రాదిదేవత లందఱా యుధములతో నెత్తివచ్చినను నీవు వారినందఱిని క్షణకాలములో ఉదముట్టింపఁగలవు. అట్టితఱి వాలినిఁగూర్చి నేను భయపడనేల? నీ శౌర్యము ముందు వాలి ఏపాటివాఁడు? నీవంటి మిత్రునిఁబడసిన నాకు భయమునకు విచారమునకు తావులేదు. రామచంద్రా! వాలిని వధించి నా భయమును బాపి నన్ను రక్షింపుము" అని ప్రార్థించెను. తరువాత రామలక్ష్మణులు సుగ్రీవుఁడు వాలి

—కొరకు 11 వ పేజీలో



● ముంద్రా కుంభకోణానికి బాధ్యులెవరెవున్నారా?
● కొత్త ఆర్థిక మంత్రిగా శ్రీ బెనగల్ రామారావు
● కృష్ణమాచారి జీవితంలో ఫిబ్రవరి ప్రాముఖ్యత

మంగళవారమువాడు జరుగబోయే పార్లమెంటు చర్చలో పాల్గొన్న తర్వాత లుధవారం ఉదయాన్నే టి. టి. కృష్ణమాచారి మద్రాసుకు విమానంలో బయలుదేరుతాడని రూఢిగా తెలుస్తున్నది. మద్రాసులో కొన్ని గంటలున్న తర్వాత కొడైకెనాల్ కెళ్లి అక్కడనే స్థిరపడిపోతాడట. కొద్దిమాసాల్లోనే పార్లమెంటుకు గూడా రాజీనామా యిచ్చి రాజకీయాలనుండి విరమించుకొంటాడని తెలుస్తున్నది. తన రాజీనామా ప్రధాని అంగీకరించిన తర్వాత తన తోబుట్టువరకు కృష్ణమాచారి నెహ్రూను మూడు పార్లు కల్సుకొన్నాడు. సంభాషణలు ఏ మైనదీ తెలియడంలేదు.

కృష్ణమాచారి రాజీనామా రాజధానిలో అన్ని వర్గాలవారికి సంతృప్తిని కల్గించినది. ప్రజాభిప్రాయం ప్రకారమే ప్రధాని అంగీకరించారు. చాగ్లాకు యిచ్చిన మాటనిలబెట్టుకొన్నారు. మొట్ట మొదట ఈ కమిషన్‌లో చేరుటకు జస్టిస్ చాగ్లా అంగీకరించలేదట. కమిషన్లు చేసిన తీర్మానాలను ప్రభుత్వం అమలుపరుపుతుందా లేదనీ, తను ఒక తీర్మానం చేస్తే ప్రభుత్వం దాన్ని మార్చి మరొక తీర్మానంగా అమలు జరుపవచ్చుననే సందేహం వెలిబుచ్చారట. కాని చాగ్లాను ఢిల్లీకి పిలిపించి ఒప్పించడం జరిగిందట.


దీనికంతా కారణం అయిన శ్రీ ఫిరోజ్ గాంధీ ఇప్పుడు కృష్ణమాచారి మీద కొంచెం అభిప్రాయం మార్చుకొన్నాడని తెలుస్తున్నది. కృష్ణమాచారి మంత్రివర్గంలోంచి పోవడం తన కేమాత్రం యిష్టంలేదనీ, ముంద్రా తుంటి కోడానికి బాధ్యులం వేరే ఉన్నారనీ, ఆ విషయం పూర్తి ఆచూకీ తీసిన తర్వాత బయట పెడతాననీ నిన్న శుక్రవారం పార్లమెంటు లాబీలో కొందరు సభ్యులతో అంటుండగా నేను విన్నాను.

*

కొత్త ఆర్థికమంత్రి రామారావుగారా?

చెవగాల్ రామారావు ఐ.సి.యస్. గారు త్వరలో కేంద్ర ఆర్థిక శాఖామాత్యుడుగా నియమించ బడవచ్చునని పార్లమెంటు లాబీలలో ఊహాగానం. ఇంతవరకు లాబీ వర్గాలలో అమెరికాలో మన రాయబారి శ్రీ బి. యల్. మెహతా పేరు వినబడుతూ ఉండినది. కాని, నిన్న ఆ పేరు పూర్తిగా మారిపోయి శ్రీ రామారావు పేరు చెప్పబడినది. రామారావును మంత్రివర్గంలోకి తీసుకరావాలని ప్రధాని చాలా పట్టుదలగా ఉన్నారట. మాజీ ఆర్థికమంత్రి దివంగత డి. టి. దేశ్‌ముఖ్ మంత్రివర్గంలో చేరకముందు రిజర్వుబ్యాంకు గవర్నరుగా పనిచేసినాడు. రామారావు గూడా మొన్నటివరకు రిజర్వుబ్యాంకు గవర్నరుగా వున్నాడు. రామారావుగారి నియామకం కొందు వారాలలోగానే జరుగవచ్చునని, ఇంతవరకు ఆర్థికశాఖ పరిధానే నిర్వహిస్తారని తెలుస్తున్నది.

59 సం॥ వయస్సుగల్గిన రామారావు ఆర్థిక విషయాలలో మంచి దిట్ట. ఇండియన్ టాక్సేషన్ కమిటీకి కార్యదర్శిగా, ఆర్థిక శాఖలో కార్యదర్శిగాను, సైనిక కమిషనుకు ఆర్థిక సలహాదారుడుగాను, రిజర్వు బ్యాంకు గవర్నరుగాను రామారావు పనిచేసినాడు. యివన్నీగాక కొన్ని సంవత్సరముల పాటు అమెరికాలో మన రాయబారిగా పనిచేసి గొప్పపేరు సంపాదించడంవల్ల ఆయన్నే ఆర్థికశాఖామాత్యునిగా చేయాలని నెహ్రూ పట్టుదలగా వున్నారట.



ఆర్థిక మంత్రిగా వీడ్కోలు పుచ్చుకున్న శ్రీ కృష్ణమాచారి

అయినగాని ఆర్థికశాఖలో మరో యిద్దరి మంత్రుల నియామకం వచ్చే రెండు వారాలలోగా జరుగుతుంది. సి. డి. దేశ్‌ముఖ్ వున్నప్పుడు ఆర్థికశాఖలో యిద్దరు డిప్యూటీ మంత్రులుండేవారు. ఒకరు రెవిన్యూ శాఖా మంత్రిగాను, ఒకరు ఎక్స్‌పెండిచర్ శాఖా మంత్రిగాను వుండేవారు. ఈ రెండింటిని, కృష్ణమాచారి తీసివేయించాడు. అన్నివ్యవహారాలు తనేమానిటరింగ్ చేయవలసి, తనకు యిద్దరు డిప్యూటీలు అవసరంలేదని అన్నాడట.

కాని తిరిగి ఆ రెండుశాఖలు వేర్వేరు మంత్రులతో పునర్నిర్మించబడుచున్నవి. ఈసారి రెవిన్యూ మంత్రిగా హుమాయూన్ కబీర్ నియామకం జరుగవచ్చునని తెలుస్తున్నది. మరొకశాఖ యిప్పుడున్న టి. ఆర్. భగవత్ అధీనంలో వుంటుంది.

13 నెలలకిత్రం ఆర్థికశాఖలో పరిధానకార్యదర్శి ఒక రుండాలని కృష్ణమాచారి నిర్ణయించి హెచ్. యం. పటేల్‌ను పరిధాన ఆర్థిక కార్యదర్శిగా నియమించాడు. ప్రస్తుతం ఆ పదవిని క్యాన్సిల్ చేశారు. పటేల్ చాగ్లా విచారణ సంఘంముందు సాక్ష్యమిచ్చి ఢిల్లీ వచ్చినప్పటినుండి తన పదవిని నిర్వహించడంలేదు.

ఈ విచారణ ఇంతటితో ఆగలేదు. పూర్తి విషయాలు తెలుసుకోవాలని పరిధుత్వం చాలా పట్టుదలగా వున్నదట. సెక్షన్ 420 ఇండియన్ పీనల్ కోడ్ క్రింద కేసు రిజిష్టరు చేయబడినది. కలకత్తా, కాన్పూర్లలోవున్న



ఆటు విద్యుత్తుతో ప్రకాశిస్తున్న పిట్టస్‌బర్గ్ (అమెరికా) అణుశక్తి శాంతియుత ప్రయోజనాల కిదొక సాదృశ్యం

హరిదాస్ ముంద్రా యిళ్లను పోలీసులు, సెంట్రల్ సి. ఐ. డి. శాఖవారు తమ ఆధీనం చేసుకొని కొన్ని డాక్యుమెంట్లకోసం వెతుకుతున్నారని తెలుస్తున్నది. ఢిల్లీలో ముంద్రా కంపెనీలలో భాగస్థుడు, ముంద్రా ప్రత్యేక ప్రతినిధి అయిన యం. యల్. సోదాని ఇంటిని నిన్న పోలీసులు పరిశీలించినట్లు, అక్కడ ఏమీ దొరక్కపోగా ఆ యింటిముందు సివిల్ రిజర్వుపోలీసుదళాన్ని కాపలా పెట్టినట్లు ఈ రోజు వార్త.

ఎల్. యస్. వైద్యనాథన్ రాజీనామా యిచ్చారని తెలుస్తున్నది. బొంబాయిలో వైద్యనాథన్ యింటిముందుకూడా పోలీసు కాపలా వుంచారట. కొన్ని డాక్యుమెంట్లు, ఒక టెలిగ్రాంకోసం కేంద్ర సి. ఐ. డి. శాఖవారు గాలిస్తున్నారట.

*


కృష్ణమాచారి జీవితంలో ఫిబ్రవరినెల ప్రాముఖ్యత

ఫిబ్రవరిమాసం కృష్ణమాచారి జీవితంలో ఒక ప్రాముఖ్యానికి వచ్చినట్లుంది. 1941వ సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ రాజకీయాలలో ప్రవేశించేందుకు ఒక పెద్ద విదేశ వ్యాపారసంస్థలో పెద్ద ఉద్యోగాన్ని కృష్ణమాచారి వదలుకొన్నారట.

1946 ఫిబ్రవరి 10వ తేదీనాడు భారత రాజ్యాంగ నిర్మాణసభలో సభ్యుడుగా

—కొరవ 8వ పేజీలో

దొంగతనము - అగ్నిప్రమాదములనుండి



మీ అమూల్యమైన అభరణములు, కాగితములు మున్నగునవి కాపాడుకొనుటకు 30 సంవత్సరముల నుండి ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతిగాంచిన

'అల్లూరాం'

యినుపపెట్టెలు ఉత్తమమైన సాధనము.

*

సందర్శించండి :-

అల్లూరాం అండ్ కో.,

హెడాఫీసు: 9/266, పెలగపేటివారివీధి, విజయవాడ-1.

బ్రాంచి: 2/156, బ్రాడ్‌పే మచ్చీసు-1.

నెల్లూరులో యేజంట్లు కావాలి.

జమీన్ రైతు

హేవిళంబి, ఫాల్గుణ శుద్ధ విదియ
2 ఫాల్గుణ 1879. (21–2–1958)

ముంద్రా వ్యవహారం

—o—

ముంద్రావుదంతం దేశంలో బ్రహ్మాండమైన సంచలనాన్ని కలిగించింది. ముంధ్రా కథ తర్వాత అధ్యాయమేమిటి? అని ప్రతిచోట ప్రశ్నపరంపరలు వస్తున్నవి.

ముంధ్రావుదంతంలో జరిగిన వూహాగానాలు కాని, వ్యాఖ్యలు విమర్శలు కాని, ఆ వుదంతం యొక్క రాజకీయ ఆర్థిక ప్రాధాన్యతకు ఒక విధంగా అపార్థం కలుగజేశాయి. ముంద్రా వుదంతం యొక్క నిజం మరుగుపడి, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిమీద అనవసర అభియోగాలకు దారితీయడం విచారకరం.

మంత్రిగా శ్రీ కృష్ణమాచారి బాధ్యతనుగురించి మాత్రమే ఛాగ్లాసంఘం తేల్చింది. కాని అది కూడ కేవలం వూహలమీద ఆధారపడి యిచ్చిన తీర్పు అనక తప్పదు. ముంధ్రా వాటాల కొనుగోలుకు సంబంధించిన నేరం వ్యాపార సరళిగాగాని, మర్యాదగాగాని జరిగలేదని ఛాగ్లాసంఘం చేసిన నిర్ణయాన్ని మేమూ అంగీకరిస్తున్నాం. కాని, అందులో శ్రీ కృష్ణమాచారిగారి అధికార దుర్వినియోగం లేదనిమాత్రం చెప్పక తప్పదు. ఈ విషయంలో వారి నిజాయితీ శంకించదగింది కాదు.

ఆర్థికమంత్రి పదవికి తాను ఎందుకు రాజీనామా యివ్వవలసి వచ్చిందో వివరిస్తూ శ్రీ కృష్ణమాచారి లోక్‌సభలో చేసిన ప్రకటన కేవలం సమర్థనీయమైనదే కాకుండా దేశానికొక హెచ్చరికవంటిది. ముంధ్రా కంపెనీల వాటాల నేరంలో ఆర్థికమంత్రి ప్రమేయం నిర్ధారణ కాలేదనీ, ఛాగ్లా సంఘం విచారణ జరిగినతీరును, అసంపూర్ణ వివరాలపై యివ్వబడిన తీర్పునుగురించి శ్రీ కృష్ణమాచారి చేసినవిమర్శతో పెక్కుమంది ఏకీభవిస్తున్నారు. నరమాంసం రుచిమరిగిన పెద్దపులుల (బడా పెట్టుబడిదారుల) గురించి వారు చేసిన హెచ్చరిక సముచితంగావుంది.

శ్రీ కృష్ణమాచారిపై లేగిన తుఫాను, ముంధ్రా కంపెనీలలో భీమాసంస్థ పెట్టుబడుల నేరం మాత్రం కానేకాదు. ఈ ముంధ్రా వ్యవహారం వెనుక, కృష్ణమాచారి విప్లవాత్మకమైన పన్నుల విధానం గిట్టని పెద్దపెద్ద పారిశ్రామిక శక్తుల అదృశ్యహస్తం వున్నదనే వదంతి ఒకటి వ్యాపించింది. దానికి కమ్యూనిస్టుల అభూయిత్వం తోడైంది.

మనదేశంలో యిటీవల ముంధ్రావుదంతం వంటి అసాధారణమైన రాజకీయ వుదంతం జరగనేలేదు. అసలు ముంధ్రావుదంతంలోని పూర్తి లోతుపాతులను ఛాగ్లాసంఘంగాని, కేంద్ర ప్రభుత్వంగాని, శ్రీ కృష్ణమాచారి గాని బహిర్గతం చేయలేదు. దీనిపుట్టుకకు, చరిత్రకు పవర్ పాలిటిక్స్ పునాది. ఇందులో కొందరు వ్యక్తులేగాక, రాజకీయ వర్గాల ప్రమేయంవుంది.

ప్రభుత్వ విధానాలను మార్పించాలనే బలిష్ట శక్తులను కృష్ణమాచారి బహిర్గతంచేయడం, దానిపై ప్రధాని నెహ్రూ ప్రభుత్వ విధానాలు మారవని గట్టిగాచెప్పడం సంతోషించదగిన విషయం. కాని యీ శక్తులను గమనించి ప్రవర్తించాలని మున్ముందువచ్చే క్రొత్త ఆర్థికమంత్రిని, హెచ్చరిక చేస్తున్నాము. ముంధ్రా వుదంతం, యింకా పూర్తి విచారణజరిగి, అందుకు నిజంగా బాధ్యులైనవారిని శిక్షించాలని ప్రభుత్వమును కోరుచున్నాము.

శ్రీ కృష్ణమాచారి ఆర్థికమంత్రిపదకి రాజీనామాయివ్వడంలో చాల వుదాత్తంగా వ్యవహరించారు. రాజ్యాంగరీత్యా, పరిపాలనా సాంప్రదాయాలదృష్ట్యా శ్రీ కృష్ణమాచారి ఆర్థికమంత్రి పదవినుండి తప్పుకోనడంకంటె మార్గంలేదు. ఆర్థికమంత్రిస్వయంగా ముంధ్రా వాటాలను కొనాలని ప్రతిపాదించకపోయినా, ఆ ప్రతిపాదనకు స్థూలంగా ఆమోదం తెలిపినందున ముంధ్రా వ్యవహారానికంతకీ ఆర్థికమంత్రే బాధ్యత వహించవలసివచ్చింది.

వాటాలకొనుగోలు మొదట్నుంచీ నిర్వహించినది ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ దనీ, కేవలం ముంధ్రాకు సహాయపడడానికే ఇదంతా జరిగిందనే ఛాగ్లా అభిప్రాయంతో మేమూ అంగీకరిస్తున్నాము. పటేల్ ఆదేశాలను తిరస్కరించకుండా, ప్రజలకు చెందిన జీవిత భీమానిధులను దుర్వినియోగం చేసిన జీవిత భీమాసంస్థ వుద్యోగులు నిందార్హులైవున్నారు. వీరి విషయమై ఛాగ్లా చేసిన ఆరోపణలు సముచితమైనవే.

కేంద్రమంత్రివర్గంలో కీ॥ శే॥ శ్రీ రఫీఅహ్మద్ కిద్వాయ్ తర్వాత, శ్రీ కృష్ణమాచారివలె దూరదృష్టిని, ధైర్యమును, చొరవను ఏ యితర మంత్రి ప్రదర్శించియుండలేదని చెప్పవచ్చును. వ్యాపార, పరిశ్రమల మంత్రిగా తనశాఖలో శ్రీ కృష్ణమాచారి నవజీవనమును పూరించడమేమి, ఆర్థికమంత్రిగా ఆయన కాంగ్రెసుపార్టీ ఆర్థికవిధానాలను సమర్థనీయంగా అమలుచేసినతీరు ప్రశంసనీయము, అపూర్వము. శ్రీ కృష్ణమాచారిగారి రాజీనామాను విచారిస్తూ, అందరితోపాటు హృదయభారంతో మేమూ వారికి వీడ్కోలిస్తున్నాము.

ముంధ్రావ్యవహారం విచారణ జరిపించి దాని సిఫార్సులన్నిటినీ స్థూలంగా ఆమోదించడంతో, ప్రభుత్వంమీద ప్రజల విశ్వాసం పెరిగింది. ఛాగ్లావిచారణ, దాని పర్యవసానంగా శ్రీ కృష్ణమాచారి రాజీనామా యితర మంత్రులకు, అధికారవర్గానికి హెచ్చరిక అయ్యింది. ముంధ్రావాటాల కొనుగోలు వంటి లావాదేవీలు, గాలాచీలు యింతకు పూర్వం కొన్ని జరగకపోలేదు. వాటి విషయంలో ఇలాంటి విచారణ జరిగివుంటే, మంత్రులు, అధికారులు బాధ్యతతోను, ప్రమత్తతతోను మెలగియుండేవారు. ముంధ్రా వ్యవహార విచారణ. మున్ముందు పాలకవర్గాలకు, అధికారవర్గానికి ఒక మేల్కొలుపు కాగలదని ఆశిస్తున్నాము.

—

మౌలానా అజాద్ స్థితి ఆందోళనకరం

కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు, భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ మౌలానా అబ్దుల్ కలాం అజాద్‌కు పక్షవాతం వచ్చింది. వారిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు డాక్టర్లు ప్రకటించారు.

అజాద్ రోగవిముక్తుడు కావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.



● రాజాజీ! రోగం ఒకటైతే మందొకటెయ్యకయ్యా
● కృష్ణోపదేశాన్ని అనుసరించిన కృష్ణమాచారి

ముదిమిని మతితప్పుట సహజం, పాపం! రాజాజీ స్థితికూడా అంతే. అగడానికీ, అల్లరికీ పనిగట్టుకుని రచ్చకెక్కిన రాజాజీకి హిందీ బజారు భాషగానే కన్పిస్తుంది. ఇన్నాళ్లూ, కండ్లు మసకలు కమ్మినవా? అసలీయన ప్రభావం ఆయన ధరించే ఆ మసకమసక అద్దాలలో వుంది. మనల్ని ఆయన స్పష్టంగా చూడగలడు; ఆయనను మనం సరిగా చూడలేము.

ఈయన తలచుకుంటే ఎంతైనా చేయగలడు. బహుసాహసి. 1942లో 'ఎదురీత' ఈదినాడు; నా దెవ్వరితో చేతులు కల్పినో వారినే ధ్వంసం చేయడానికి తదుపరి పూనుకున్నాడు. ఆ శక్తినిమించేసరికి, దానితాత మరొకటి తయారైనది. కాగా, లోగా తాను సత్యమూర్తిని దించబూనినపుడు ఏ 'శిఖండి' ఎదురాయెనో, అదియే తనస్థానే గద్దెనెక్కినది. కాని, నేటికీనాటికీ మానసికి మనిషికి పోలిస్తే ఆ 'శిఖండి'కి గల నిజాయితీ మరెవ్వరికీలేదు. ఆ వ్యక్తి ప్రథమంలో నిష్కళంకజీవి. పిదప బురదలోకి మిగిలినవారెవరనే ప్రవేశించి దానినే పన్నీరుగా భావించి ఒడలంతా పూసుకున్నాడు. ఏతే ఈ దోషం అందరికీ సమానమైనదే.

అంతరాత్మలో రాజాజీ అభిప్రాయం పై రెండు శక్తులతోనూ పోరి జయించవలెనని. ఈ అభిప్రాయం హర్షించదగినదేగాని టక్కుటమారాలతో వారిని జయించడం సాధ్యంకాదని గుర్తెరుగుట మంచిది.

నాడు టి యస్. నాయర్ కాంగ్రెసు పక్షాన నిల్చినపుడు కాంగ్రెసువారంతా కులభేదాన్ని పాటించక నాయర్ను బలపరచివుంటే బ్రాహ్మణేతరోద్యమం పుట్టేదేకాదు, ద్రావిడకళగం అంతకుముందే వుండేదిగాదు. అందువల్ల తమిళనాడులో కావలసింది కుప్పిగంతులయందు కజగం నాయకులను మైమరపించే వ్యవహారంగాదు. బ్రాహ్మణేతరుల విశ్వాసాన్ని పొందగల కాంగ్రెసు నాయకుడొకడు కావలెను. అట్లే బ్రాహ్మణుల విశ్వాసాన్ని పొందగల కాంగ్రెసు నాయకుడొకడు కావలెను.

దక్షిణాదిన ప్రకాశం, నాడార్ అట్టి పాత్రను అతిసమర్థనీయంగా పోషించగలవారైవుండిరి. కాని విధిబలీయమై వారందుకు తగు పరిపూర్ణంగా సమర్థులుకాలేక పోయిరి. ఇందులో తప్పెవరిది అనే అంశాన్ని యిక్కడ చర్చించదలచలేదు. పరిస్థితిని వున్నదున్నట్లుగా మనం గుర్తించడం ముఖ్యం. అందు కొరకే ఈ ప్రస్తావనంతా జరిగింది.

ఏతే ఇప్పుడు కావలసిందేమిటి? రాజాజీని [illegible] అభినందించి ప్రయోజనం లేదు. దక్షిణాది మనుష్యుల మనస్సులలో పేరుకపోయిన కల్మషాన్ని పెకలించివేసేవాడు కావలెను. అట్టివాడు రానంతవరకు నాయకర్, అణ్ణాదొరై, అప్పుడప్పుడు రాజాజీ వంటి వారల విచిత్రవేషాలకు పోషణ వుండనే వుంటుంది.

అందుకని, రాజాజీ! రోగం ఒకటైతే మందొకటి వేయకయ్యా, మహాప్రభో! దక్షిణాది వారిచేత హిందీవద్దనిపించి, కేంద్రంచేత ఒప్పించగానే నాయకర్, అణ్ణాదొరై ప్రభృతుల కాళ్ళు, చేతులు పడిపోవునా? వారికి పక్షవాతం రాగలదా? వారినడుములు విరిగిపోగలవా? అట్లా జరగదని నీకు తెలియదా? తాత్కాలికంగా, వారికిబదులు నీవే నాయకుడవైనావు దాక్షిణాత్య ప్రజావాహినికి! జోహారులందుకుంటున్నావు! ఆతర్వాత?

భాషావాదం, రాష్ట్రవాదం ద్రావిడ, మున్నేత్ర కజగాలకు చేయూతలు. అసలైన పునాది తమిళనాడులోనేమి ఇతరత్రా దక్షిణాదిలోనేమి లోలోపల వుంటున్న మనోమాలిన్యం. అదిపోతే, ఈ వాదాలన్నీ యిక వుండవు. అప్పుడు అణ్ణాదొరైవంటి వక్త హిందీలో భాషిస్తూవుంటే హిందీవారు సంభ్రమాశ్చర్యాలకు లోనుగాక తప్పదు?

◆ ◆ ◆

అసలింతకూ దోషమంతా కేంద్రంలో వుంది. ఒకతోరకం మనుష్యులను నిర్లక్ష్యం చేసి, పదోరకం, పదకొండోరకం మనుష్యులను (ఒక్కొక్కప్పుడు కేవలం వార్ క్వాలిటీ సరుకును) ఏరి విదేశాలకు రవాణా చేస్తుంటే, మరి పనిలేని ఒకతోరకం మనుష్యులు గోళ్లుగిల్లుకుంటూ కూర్చుంటారా? బ్రహ్మాండైనపుట్టు రిమ్మ తెగులు అన్నారుగదా పెద్దలు! అంతమాత్రం ఆలోచన అక్కరలేదా కేంద్రంలోని పెద్దలకు?

బ్రిటిష్‌వారియంత్రాన్ని నడుపుతున్నాం. రాగాలేవుంది, వారి తంత్రాన్ని—మంచి, మంచి పద్ధతులలోనైనా—మనం నేర్చుకున్నామా? వారి హయాంలో సిద్ధమైన పెద్దలందరికీ ఏదోవిధాన వారు పనికల్పించారో లేదో చూడండి. వారి రాజ్యాన్ని కాచి రక్షించిన వీరేగదా అంతకాలమూను! [illegible] మంది ఎక్కువైనారు, మజ్జిగ పలచనైనది, ఇంకా ఎన్నో అవాంతరాలు వచ్చిపడినవి, దాని పరిణామం మనకు అనుభవైక వేద్యమే గదా! కాని వీలైనంతవరకు తమహయాంలో, తమకు పనికివచ్చేవారిని ఎవరినీ వారు చేయి జారనివ్వలేదు.

ఇంతటనైనా ఈ 'రాజాజీ పాఠాన్ని' నేర్చి కేంద్రం మున్ముందు జాగ్రత్త పడుగాక!

◆ ◆ ◆

కృష్ణమాచారి కృష్ణోపదేశాన్ని అక్షరాలా అనుసరించాడు! కేవలం నిష్కామకర్మగావించి తనదారిన తాను వెళ్లిపోతున్నాడు! ఇంతటి మన ప్రధాని మహాభాగ్యశాలి. అది మన సౌభాగ్యం కూడాను.

—కొరవ 12 వ పేజీలో

పట్టణాలలో కోట్లాది ఆస్తులుంచుకునేందుకు అభ్యంతరం లేదుకాని

రైతును నెత్తిమూటలమ్ముకునే స్థితికి తెస్తారా?

భూగరిష్ఠ పరిమితివల్ల అధికోత్పత్తి రాదు; సాంఘికన్యాయం చేకూరదు

ఈనెల 14, 15 తేదులలో బెంగుళూరులో దక్షిణభారత వ్యవసాయదారుల మహాసభ జరిగింది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభను ప్రారంభించారు. ప్లానింగుకమిషన్ నియమించిన భూ సంస్కరణల వుపసంఘసభ్యుడుగా, పంజాబురాష్ట్ర వ్యవసాయ డైరెక్టరుగా, అనేక వ్యవసాయ సంస్థలకు, సంఘాలకు ఆధ్వర్యం వహించి వ్యవసాయరంగంలో విశేష అనుభవాన్ని గడించినవ్యక్తి, స్వయంగా వ్యవసాయంచేసే రైతు, మాజీ పార్లమెంటు సభ్యుడు అయిన సర్దార్ లాల్‌సింగు, యీ మహాసభకు అధ్యక్షత వహించి, భూ సంస్కరణల సాధకబాధకాలనుగూర్చి కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈ సమస్యపై అన్ని దృక్పథాలకు చెందిన అభిప్రాయాలు తెలుసుకునే అవకాశం పాఠకులకు కల్పించేందుకు, లాల్‌సింగు వుపన్యాసములోని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా దిగువ యిస్తున్నాము. —సం. జ.రై.

సర్దార్ లాల్‌సింగ్ గారు, భూసంస్కరణాల దృష్ట్యా అధికాహారోత్పత్తి వృద్ధికాగలదా లేదా అనేవిషయం పరిశీలిస్తే, భూమిని ముక్కలు చెయ్యడంద్వారా ధాన్యోత్పత్తి పడిపోగలదని చెప్పారు. ఒకనాడు ధాన్యాగారమనుకున్న పంజాబు రాష్ట్రం నేడు తిరుగురాష్ట్రమై పోయిందన్నారు. చిన్న భూఖండాలలో వ్యవసాయం లాభదాయకం కాదని స్టాలిన్, జర్మన్ ఆర్థికశాస్త్రవేత్త డాక్టర్ షాచ్ గారలు స్పష్టంగా అపూర్వంగా చెప్పారని అన్నారు.

అమెరికాలో మొత్తం ప్రభుత్వ వ్యయములో నూటికి 60 వంతులు రైతులకోసం ఖర్చుచేయబడుతుండగా, యిండియాలో నూటికి 10.3 వంతులే రైతులకోసం ఖర్చుచేయబడుతున్నదన్నారు.

భూసంస్కరణల భయంతో చాలమంది రైతులు తమ భూములపై పెట్టిన పెట్టుబడులను వుపసంహరించుకుంటున్నారనీ, యిది వ్యవసాయమునకు పెద్ద విఘాతమనీ, వ్యవసాయంమీద ఎంత ఖర్చు చేసినా, మనం పురోగమించలేకుండుటకిదే కారణమని చెప్పారు. మేధావులైన రైతుసోదరులు యీపాటికే వ్యవసాయాన్ని వదలివేశారన్నారు.

భూదాహం

గాలి, నీరు ఎట్లనో భూమివిషయంకూడ అంతేననీ, పరిమితికి మించి ఏవ్యక్తి అదనంగా భూమికలిగి వుండరాదని గౌరవనీయులైన మంత్రులనడం జూస్తే మన రైతులగతి ఏమికానున్నదో అనీ, వ్యవసాయవృత్తి పవిత్రతను కోల్పోగలదని భయమేస్తున్నదని శ్రీ లాల్‌సింగ్ చెప్పారు. జవానులు, కాపలాదార్లవంటి శాశ్వత వుద్యోగాలిస్తే లాభసాటికాని వ్యవసాయ వృత్తిని వదలివేయుటకు లక్షలాది రైతులు సంసిద్ధంగావున్నారన్నారు. భూదాహమనేదదీ లేదనీ, వుండేదల్లా ఆకలి యేననీ, దానిని తీర్చుటకు ఆహారం ఒక్కటే అవసరమైవున్నదన్నారు. భూమిని ఒక ఫ్యాక్టరీతోగాని లేక మిల్లుతోగాని లేక పరిశ్రమతో పోల్చవలసివుందనీ; అధికాహారోత్పత్తి, వ్యవసాయరంగంలో వివిధవర్గాలవారికి వ్యవసాయ లాభాలను సమానంగా పంచిపెట్టడం, వ్యవసాయం యొక్క ప్రధాన ఆశయాలుగా వుండాలన్నారు. జాతీయప్రభుత్వం ఎక్కువ [illegible] న్యాయంప్రకారం, భూస్వామందరు, కౌలుదారు, వ్యవసాయకూలీలకు, అందులోవచ్చిన లాభాలను సమానంగా పంచవలసివుందన్నారు. మరొకరకంగా భూసమస్యను పరిగణిస్తే దేశం ఆర్థిక అనర్థకాలకు గురికాగలదనీ, ఎక్కువమందిని భూమిపైకి యెగదోలడం ప్రభుత్వ దివాలాకోరు విధానాన్ని రుజువుపరుచుకోవడమే కాగలదని హెచ్చరించారు.

భూపరిమితులు: సాంఘిక దృక్పథం

(i) అధికోత్పత్తి లేక అధికసంపద, (ii) సాంఘికన్యాయం లేక వివిధ వర్గాలమధ్య సంపదలో విపరీత తారతమ్యాలను తొలగించడం, భూగరిష్ఠ పరిమితుల ఆశయాలై వుండవలెనన్నారు. కాగా భూమిని సమర్థవంతంగా సాగుచేసి మంచిపంటలు పండించుచున్న రైతుల భూఖండాలను తునాతునకలు చేస్తే అధికోత్పత్తి సాధ్యంకాదన్నారు. ఇక రెండవ విషయం— సాంఘికన్యాయందృష్ట్యా రూ. 3600 ల ఆదాయమును యివ్వగలిగే కుటుంబానికి గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తే ఒక్కొక్కరికి నెలకు రు. 60/-లు వస్తుందనీ, దీనితో ఆహారం, గుడ్డ, గృహవసతి, విద్య, వైద్యసౌకర్యం, వివాహాలు తదితర సాంఘిక బాధ్యతలను సమకూర్చుకోవాల్సి వుంటుందనీ, మరొకవిధంగా చెప్పాలంటే, ఇండియా జనాభాలో 85 వంతులుగల గ్రామీణప్రాంతంలో గొప్పకుటుంబాలవుతుకేదీ క్రిందితరగతి గుమస్తా లేక చిన్నదుకాణాదారు లేక పట్టణాల్లో నెత్తిమూట అమ్ముకునేవారి దశకు వస్తాయనీ; కాగా పట్టణాలలో కోట్లాది ఆస్తులుంచుకునేందుకు ఏఅభ్యంతరం లేకపోగా

శ్రీ లాల్‌సింగ్ అభిప్రాయాలు

రైతులనుపట్టి పీడించడంలో ఏమైనా సాంఘిక న్యాయమున్నదా అని శ్రీ సర్దార్ సింగ్ ప్రశ్నించారు.

—కొరవ 9 వ పేజీలో



నెల్లూరు వుబ్బటిల్లు

విమర్శకుడు

కలరాపల్ల 32 మంది మరణం

కలరా, వాంతులవిరేచనాలతో బాధపడుతూ ఇప్పటి వరకు జిల్లా ఆరోగ్యశాఖవారి కొత్తప్రకారం 15 రోజులలో అంతమైన వారంలో కలరావ్యాధి వివరం —

ప్రాంతం	కలరా వారు	మరణించిన వారు
కట్టుబడికాలు	15	6
ముత్తుకూరు	1	1
మనుబోలు	3	3
గూడూరుపట్నం	19	5
వెంకటగిరి ,,	51	10

ఇదివరకు ఇంచుమించు కొలరా ప్రాంతంలో 30 మంది కలరా వ్యాధిగ్రస్తులు పంచాయతీ అధ్యక్షులు తెలియజెయ్యగా ఆరోగ్యశాఖవారు బోదూరు కూడా యిటువంటి కలరాకేసులు వెలుగులోనికి వచ్చినట్లు తెలియజేస్తున్నది. ఈనెల 20 వేదుకరకు కలరా వ్యాధిగ్రస్తులు జిల్లాలో 121 మంది కలరా తీసుకొన్నా, 32 మంది మరణించారు.

మశూచివల్ల 17 మంది

జిల్లాలో ప్రబలినప్రాంతాలలో ఎక్కడికక్కడే వ్యాపించి 15 రోజులలో అంతమైన వారినికి ఆరోగ్యశాఖవారిచ్చిన వివరం.

ప్రాంతం	సోకిన వారు	మరణించిన వారు
వెల్లూరుతాలూకా		
ముత్తుకూరు	13	5
బ్రహ్మదేవం	5	-
వాకాడు	5	-
పూడిపర్తి	4	1
పొదిలితాలూకా		
మాలకొండాపురం	5	2
దోరువారిపాళెం	5	1
రాపూరుతాలూకా		
రాపూరు	5	-
దర్శితాలూకా		
కలిచేడు	4	1
కందుకూరుసబ్‌డివిజన్	1	-
ఉదయగిరి		
కరివెంపల్లి	3	-
కోవూరు		
కనుపూరుపాడు	1	-
ఇందుకూరుపేట	3	-
కొడవలూరు	1	-
మర్రి	4	2
నాయుడుపేట		
పుట్టంరాజుకండ్రిగ	1	-
తడ	3	1
వెంకటగిరి సబ్‌డివిజన్	8	—

వెంకటగిరి 50 మందికి సోకగా 12 మంది మరణించారు.

ఇంకనూ ఆరోగ్యశాఖవారి రక్షణలు కొనసాగుతూ వున్నవి. వ్యాధి వ్యాపించినప్పుడు ఆయాప్రాంతాలలో ఆరోగ్యశాఖవారు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలియజేస్తున్నారు. ఈ వ్యాధి ప్రబలకుండా ముందుగా టీకాలు వేయించుకోవడం అవసరం.

శివారెడ్డి సన్మాననిధి

★

31—1—58 నాటికి వచ్చిన విరాళాల వివరం. రూ. 5052/-

ఈ కార్యం నిమిత్తమై విరాళాలిచ్చినవారు:

శ్రీమతి వెంకాయమ్మ అండ్ కో.	రూ. 116/-
శ్రీ వి. వి. రెడ్డిగారు	రూ. 50/-
శ్రీ వి. ఆర్. రావుగారు	రూ. 50/-
శ్రీ వి. ఆదిశేషారెడ్డి	రూ. 50/-
శ్రీయుత్. యస్. రెడ్డి అండ్ కంపెనీ	రూ. 50/-
శ్రీ మన్నెపల్లి సుందరామిరెడ్డి	రూ. 25/-
శ్రీ వల్లూరు కాకుస్థారెడ్డి	రూ. 10/-
శ్రీ కొక్కొండ వీరారెడ్డి	రూ. 25/-
కేవలి సైదాపురం	రూ. 10/-
మొత్తం	రూ. 5438/-

ద్వారంగేపిన దాతలు దయచేసి తమ విరాళములను పంటి, కమిటీ కార్యదర్శులకు పంపవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—కమిటీ.

నెల్లూరు మునిసిపల్ కమిషనర్ గారు నూరు కి పరిటకటిస్తూ, కలరా — సంబంధి తిరిగి రోగులను తక్షణం మరి వీలైన ఆసుపత్రులకు పోక్సులలోనికి తెచ్చుటకు ఏర్పాట్లు చేస్తుంది, కొత్తగా కొన్ని బావులను తవ్వించి నిరుపయోగంగా వున్న బావులను పూడ్చివేయించి, ఇంటింటికి క్లోరినేషన్ చేయించి, ప్రజలు ఆరోగ్యవంతులుగా వుండుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజలు పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యశాఖవారు చేసిన ఏర్పాట్లకు సహకరించడం ద్వారా మాత్రమే ఈ వ్యాధిని అరికట్టగలమని ప్రజలు గుర్తించాలి.

ఆచూకీ తెలియని స్త్రీ శవము

ఈనెల 14 వేది కొదవలూరు పరిసరములలో మలిచేటికి ఉత్తర పుగట్టుమీద పూడ్చిపెట్టబడివుండిన ఒక స్త్రీ శవం బయటకు తీసి భూమ్యాసురాజారావు పాలెం మహాలక్ష్మి వ్యాపించి యున్నదని, యిది అన్నిగ్రామాలకు పాకిన వ్యాధిగా వున్నదని, మరుసటి కలరావల్ల చేదవారిలో మాత్రమేగాక, గాలిలో వ్యాపించే కలరాబాక్టీరియా, గాలిలో వ్యాపించే కలరాబాక్టీరియా వల్ల ఎక్కువమంది, కావున ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాధి నిరోధక వాక్సిన్ వేయించుకొనుటకు ఆరోగ్యశాఖవారికి తెలియజేసి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

తుపాకితో కాల్చుకొని కానిస్టేబిల్ ఆత్మహత్య

ఈ నెల 20 వేది ప్రాతఃకాలం 8 గం.కు వెల్లూరులోని పోలీసుస్టేషన్‌లో కానిస్టేబిల్‌గా పనిచేస్తున్న 50 సంవత్సరాల వయస్కులైన పాపయ్యగారు, ఫ్లేగ్ ఫోర్‌కాకి వెళ్ళేముందు తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే వెల్లూరుపోలీసు వెళ్ళి పరిశీలించగా చెప్పి లేదని మరణించాడట.

పాపయ్యకు ఏడుమంది పిల్లలు కలరని, యీ పంథొమ్మిదవ ఏట యింకొకరు పుట్టి పిల్లలు దారిద్ర్యబాధలో విసుగు చెంది యిందుగా ఆత్మహత్య పాల్పడ్డాడని అనుకొంటున్నారు.

వ్యవసాయ ప్రదర్శనం

రంగని తిరుపాల్ పండర్సంగా, కాలా కాఫీల ఆవరణంలో మార్చి 5, 6, 7 తేదీలలో జరుగబోవు జిల్లా వ్యవసాయ ప్రదర్శనకు సంబంధించి కార్యనిర్వాహక సంఘ సమావేశం జరుగుటకు, పత్రికా ప్రకటన చేయుటకు, సంఘ ప్రతినిధులు, ఆహ్వానించుటకు, కొందరు సభ్యులు, కొందరు ప్రతినిధులు, కొందరు ఉపాధ్యాయులు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శులు, ప్రకటన చేశారు. ప్రదర్శన ఫిబ్రవరి 4—3—58 రాత్రి 8 గంటలలోగా తమ వస్తువులను తీసుకొనిపోవలసిందిగా జిల్లా వ్యవసాయాధికారి శ్రీ సోమశేఖరరామకృష్ణ గారు ఆహ్వానించి చేస్తున్నారు.

పాము మంత్రము

పాములవాని, విషచికిత్సలు గురించి కరపత్రము, "వెల్లూరు రంగాపిళ్ళై అన్న" అని కరపత్రంలో వున్నది. చెప్పిన ఎదుట కనిపిస్తుందని, తిన్నచో ఏమి జరుగుతుంది, కరిచినవాడికి, కరిచినప్పుడు ఎన్నాళ్ళకు ఎన్ని రోజులకు కాటు వేసిన పాము, ఎన్ని రకాలు, పాము ఆకు తిని తిరుగుతుందని చెప్పుకొన్నారు.

కొన్నిలు: పట్టభద్రుల స్థానం

పోటుండి శ్రీ పాపిరెడ్డి ఆదిశేషారెడ్డి వి.కాం. గారు యిట్లు ప్రకటించారు —

"... వెల్లూరు-రాయలసీమనున్న పట్టభద్రుల స్థానాలలో వెల్లూరుకు ఓక్కసైకా దోక్కోట్టు చూపవలసియున్నది. ఓక్కరుకుండి ఒకరుంటే ఎక్కువమంది పోటీకివిపక్షంలో, వెల్లూరు మండల పీట్లుచిలి, ఆన్నిస్థానాలు రాయలసీమకే పోవచ్చు. కాబట్టి మనవెల్లూరుండి ఓక్కరు మాత్రమే పోటీచేయడం ఆన్ని విధాల మంచిది. వి.సి. సుబ్బారెడ్డిగారిలోటి పెద్ద బలము ముఖ్యంటి ని నిబంధనలని వుంటుంది. ప్రజాప్యాన్యంలో యువకులను తెరిపించడం అవసరం. పట్టిలి దళా పాకిచారికి అవకాశమివ్వడంగూడా వాంఛనీయంకాదు. కోటగ్రామానికిచెందిన శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు యువకులు, వి.ఏ.,బి.ఎల్. ప్యాసైన విద్యార్థులు, పట్టణాలలో ఆభిమానుల వ్యక్తి. చాల్తాలలో చదువుకున్నవారు విశ్వ విద్యాలయమున్న విద్యార్థి పవిత్రహృదయుల పూర్వపత్ర పంపగ్యత్తుగా పనిచేశారు. విద్యార్థి కాంగ్రెస్ అభివృద్ధికి గూడా కృషిచేశారు. ఈ పుణ్యాత్ముడైన యువకుణ్ణి వెల్లూరుమండల ఆభ్యర్థిగా నిలబడం ఏమాత్రమూ వుండరాదని మనవి చేస్తున్నాను."

శ్రీనివాసులురెడ్డిగారికి సంబంధించి, ఆది శేషారెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. శ్రీనివాసుల రెడ్డి పుణ్యాహవంచుడేగాను, పూర్వ మూర్తిగూడా. ఆ దిగా ఉద్యోగానికి పోవలసి ఆసురకరిగాని, వ్యాయవాద వృత్తిలో పరిచేంచాలనే పరుగుహులం గాని లేక, పూర్తి కాలాన్ని పరిజనసేవకు వినియోగించే ఆవకాశమున్న వ్యక్తి, కాని జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ఎంపిక చేసి, ఏ.ఐ.సి.సి.లో ఒకమాటచెప్పి, వారి ఆభిప్రాయాలు లభించిన తర్వాత ప్రచారానికి పూనుకోవలసి వుంటుందని శ్రీనివాసుల రెడ్డిగారికి తెలియజేస్తున్నాము. ఎందరో ఆభ్యర్థులు పర్యటిస్తూ వుంటుంది కాబట్టి, ముందు మిగిలి రంగంలో దిగితే, తర్వాత ఎన్నో యిబ్బందులుంటాయి. అయితే శ్రీనివాసులురెడ్డిగారిలోటి యువకుని కాంగ్రెస్ నిర్ణయిస్తే మేమంతా పంపోషిస్తాము.

రెడ్‌క్రాస్ ట్రెయినింగు

నిధి విద్యాలయాలకు చెందిన 40 మంది పుణ్యాధ్యాయులు, వి. ఏ. యం. హైస్కూల్‌లో ఏడవ హెడ్ మాస్టరు మరియు శ్రీ ప్రసాదరావుగారిచే ఆయుధ వారాలపాటు శిక్షణ యివ్వబడుచున్నది. ఈ శిక్షణ కేంద్రమును స్కౌట్ డి. ఇ. ఓ. శ్రీ కాలాచారి ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మోహనరామకృష్ణ గారు అధ్యక్షత వహించారు.

8 తేది వేదుకరకుగాను ప్రాథమిక పుణ్య, ఆరోగ్య శిక్షణము, ఆగ్ని ప్రమాద నివారణకార్యక్రమము గూర్చి మాట్లాడి ప్రసంగించారు. కాబట్టి గాను దేశి చేయ బడుచున్నది. ఆగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఎలా ఆదుకోవాలి, ఎలా రక్షించాలి, ఎలా ఆర్పాలి, ఎలా ఆపాలి అని ప్రాథమిక విషయాలు నేర్పుచున్నారు. శిక్షణం ఏప్రిల్ 15 వ తేదిన ముగియును.

ఆనందరావు మా ప్రతినిధికాదు

తన స్వంతకార్యక్రమమున కొంత కాలంక్రితం మాట్లి. ఆనందరావు ఆనుచాయి కొన్ని ప్రకటనలు చెల్చి యిచ్చినారు. ఆంతేకాని మేము మా పక్షానిధిగా వారికెన్నడు ఆధికారమిచ్చినది లేదు. ఇట్టిదు వారిచర్యల వున్నదీ మాకు తెలియదు. కాని వారు ఆవ్యవస్థలకు మా ప్రతినిధులని చెప్పకొనుచున్నారట. అది నిజం కాదు. వారేమి చేసినను మేము బాధ్యులముకాము.

—మేకేకరు, జనరల్ సైరు.

సార్టింగ్ ఆఫీసు

ఫోనంచారి వీధినుండి కైవ్వేస్టేషనకు మార్చిన తర్వాత, పట్టిలకు చాల ఆసౌకర్యంగా వున్నదని, కావున దీనిని టవున్ లోనే ఆందరికి ఆనుకూలంగా వుండు లాగున సెలక్టుచేయవలసిన ఒక చోటకు మార్చుచున్నారు. ఈ ఆసౌకర్యం విషయం ఆందరూ తెలిసుస్తున్నారు. పోస్టాఫీసు ఫోను నంబరిని, సార్టింగ్ ఆఫీసును టవున్‌లోనే మార్చుకుమనుకొన్నా యని కోరుచున్నాము.

గంగాగౌరి సంవాదం

పవ నెల్లూరు పంట్ — ఆంటే కొట్టే వెంకట్రామయ్యరెడ్డి, మునుమూరు శేషారెడ్డి పోటాపోటీగా విద్యాభ్యాసంలోనూ, ఆటపాటలలోనూ, వ్యాయామంలోనూ ప్రథమ స్థానాలు సంపాదించి యున్నవారు. ప్రస్తుతం వీరిరువురు డైరెక్టర్ సీ.ఇ.ఓ.తో తయారైన 'గంగాగౌరి సంవాదం'విడుదలై, విజయవంతంగా నడుస్తున్నది. ఈ చిత్రంపట్ల చిన్నా పెద్ద మాహరు తెలియదు. కాని వారు అభ్యుదయభావాలు గలవారట. అది నిజం కాదు. వారేమి చేసినను మేము బాధ్యులముకాము.

సానుభూతి

ఢిల్లీకాలం జరుగుతున్న పార్లమెంటు ప్రతినిధిగా పనిచేసిన్నట్టిన్న 'ధాంతాభ్రీ' పనిపాదయత్నంగా వున్న డాక్టర్ సూర్య భిక్షాలుగారి, టాన్సిలాల్ శేదాగేలరీ డాక్టర్ ఆప్పారావుగారి కుమార్తె డాక్టర్ శ్రీమతి అప్పల్ల వసుంధరాదేవి తన 82-వ ఏట స్వర్గస్థురాలైనారు. వీరి మృతిపట్ల పార్లమెంటు సభ్యులు సానుభూతి.

పశువుల ఆస్పత్రి

ప్రభుత్వస్థితిలోనున్న, 400 రూపాయల వితరణతో నిర్మించిన 3 తేది పశువుల ఆస్పత్రిని రేపటిరోజే, మ్యూజిలో పుండిన డాక్టరు లేకుండానే, ఆవరణంగానూ రాజకీయాలకు, మునుపటి రమ్మన్నారని, నెల్లూరు కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు.

పాలేరుపల్ల ఆభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన ప్రాంతాలలో, ఆధికారులు ఇంకా ఖర్చుచేయకుండా వుండటంపట్ల ప్రజలు ఆసంతృప్తి వ్యక్తంచేశారు.

గోపాలరెడ్డిగారి కార్యక్రమం

వ్యక్తిగత రెజవాద వంద్రశేఖరరెడ్డిగారి సహాయమని వివాహ పంచర్యంలో ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నూర్చి 7 రోజు పెల్లారు చేస్తున్నారు. వారు 7, 8, 9 రోజులలో వెల్లూరులో వుండరు.

9 రోజి శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో 'సుందరకాండ' ఆధారతి వ్యక్తిగత కథనం సుందరరామిరెడ్డిచే బహుగారంభ బడిన గాంధీజీ పాలరాతి విగ్రహాన్ని శ్రీ గోపాల రెడ్డిగారు ఆవిష్కరిస్తారని తెలియున్నది.

వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం

శ్రీ ఎన్. రాజ్యాక్షేత్రరెడ్డిగారి ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా, కులమత పక్ష విచక్షణలు లేకుండా సేవచేస్తున్నట్టి వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం 20 సంవత్సరాలు సేవచేసినమ్మంగా మార్చిలో జరిగే వార్షిక ఉత్సవంలో ఘనంగా సత్కరించనున్నారు. పెద్దలారా! పుధారతిలు చల్లండి.

వై. సుబ్బారావుగారి ఉద్యోగ విరమణ



వైకే సుబ్బారావు వెల్లూరు జిల్లాలో 27 సంవత్సరాలపాటు వివిధోద్యోగములు, పదవులు అవరిమితమైన పాండిత్య శ్రీ కె. సుబ్బారావుగారు 15 రోజి రిటైరవుతారు. 20 రూపాయల జీతంతో ప్రారంభించి, వివిధ పదవులలో 500 రూపాయల జీతంపొందే వున్నతస్థితికి వచ్చారు. మూడోస్థానాని, అంచలాలనాని దర్శకత్వం లేనివుండడం వివిధ తిర్వాత నూడా మంచి పేరుపొందడం వల్లనే ఈ వ్యక్తులు అయన పదవిరిమణకొర్చున్న దుర్వార్తా అయన అభిమానులకు కలవరపెట్టినది.

రామచంద్రారెడ్డిగారికి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి

వెల్లూరుజిల్లా ఉంచాయిల ప్రముఖ వ్యక్తులు శ్రీ వెళ్ళమాలు రామచంద్రారెడ్డి గారు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికకావడం యుదాహరణం. వారికి మా అభినందనలు.

ఎన్నికల్లోనూ జిల్లా పంచాయితీల మళ్ళీ ఏర్పాటు, వర్గ విద్వేషాలు, జిల్లాబంధు సీతిపోవడం, వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్ష పోటీలంధువెటి ఏర్పాటయం చాల మంది తెలియదు. మొన్న 16 రోజి హైదరాబాదులో జరిగిన జిల్లా పంచాయతీ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలో వారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారి ఎన్నిక ఆనివార్యమని ముందుగానే తెలిసినా, ఎన్నిక ఏకగ్రీవమవడం ఆనందదాయకం

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 427 of 45. E. P. 205 of 57.

The State of Andhra represented by Dt. Collector - Nellore —D. H. Vunnamreddi Anki Reddi & Others—J. D.

పై వాదాంశాని డిక్రీకాకి రాబట్టుటకు 1-వ ప్రతివాది వున్నంరెడ్డి అంకిరెడ్డి కాలూకు పెద్యూలు దాఖలా భూములు పై కోర్టువారి యెమట 7-4-1958 తేది పగలు 10 గం॥కు యేలము చేయబడును.

పెద్యూలు:- తెగచెర్లగ్రామం, గూడూరు తాలూకా 1-వ ప్రతివాది తాలూకు

పట్టా:	సర్వే నం:		విస్తీర్ణం:	కిస్తు:
78	110	తోట	4-87	సమిష్టిన 2-43½
79	208/1	మేత బీడు	1-56	పూర్తి 1-56
	209	,,	4-69	,, 4-69
42	112	రాతితో	11-20	సమిష్టిన 3-50

—మొత్తం:- యా 12-18½

కొట్లలో ¼ భాగమునకు వచ్చుబడి యా 3-4½ కొంటలు ప్రతివాది వున్నంరెడ్డి అంకిరెడ్డికి వాక్కుకలిగి అందులో వున్నంరెడ్డి ఆదెమ్మకు ధరణం చార్జికి పోబడి సర్కారు పాటరూ. 1000/- లు.

—యఱ్ఱ. సుబ్రహ్మణ్యఅయ్యర్, వకీలు మెంటు ప్లీడరు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. 322 of 54. E. P. 406 of 56.

పుట్టంరెడ్డి కమలమ్మ —D. H.

జిడ్డా పాలయ్య ... —J. D.

పై సెంబరులోని డిక్రీ బాకి రాబట్టుటకు ప్రతివాది స్వాధీన అనుభవంలో పెద్యూలు దాఖలాఆస్తిని పై కోర్టువారి ఎదుట 31-3-58 తేది పగలు యేలము చేలబడును.

పెద్యూలు:- రావూరు తా॥ చీకవోలు గ్రామములో ప్రతివాది తాలూకు ప్రతివాది స్వాధీన అనుభవములోని

పట్టా:	సర్వే నం:	విస్తీర్ణం:	కిస్తు:
కపె	389/8 పుంజ	0-10	0-1-0
	389/7 ,,	0-06	0-1-0
	394/2 ,,	0-07	0-1-0
	394/4 ,,	0-68	0-8-0

—మొత్తం:- యా 0-91 ట్లు.

పరాకారుపాటరూ. 500/- లు.

—యఱ్ఱ. సుబ్రహ్మణ్యఅయ్యర్—వాదిప్లీడరు.

మైనింగు రిజిస్టర్లు

1956 మైనింగు రూల్సు ననుసరించి గనులలో నిర్వహించవలసిన రిజిస్టర్లు A నుండి J వరకు పెట్టుగాను - విడిగాను మావద్ద దొరకును.

రాయల్టీరిజిస్టర్లు మూడురకాలు, పేమెంటు ఆఫ్ వేజెస్ రిజిస్టర్లుగూడా మావద్ద వున్నవి.

జమీందారైతుప్రెస్,
నెల్లూరు

పల్లెలు ★★★

శ్రమదానంతో పదిమైళ్ళరోడ్డు

గ్రామస్తుల ప్రయత్నం : కృషికి ప్రారంభోత్సవం

ఉదయగిరి తాలూకా చాకలకొండ గ్రామాభివృద్ధి పంచాయితువారి యాజమాన్యమున శ్రమదానంతో నిర్మింపబడనున్న చాకల కొండ – విజయవాడ పదిమైళ్ళరోడ్డుకు 7 తేది రాత్రి 9-30 గంటలకు జిల్లా పరిషత్ అధికారి శ్రీ పి. మల్లికార్జునంగారు ప్రారంభోత్సవంగావించారు. ఈ మహోత్సవసభకు లోకసభ సభ్యులు శ్రీ కేదార్ల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

రాధాకృష్ణమూర్తిగారి సాయకత్వాన వెయ్యిమంది పైచిలుకు 1½ మైలు ఎదుకేగి వాయకులకు; అధికారులకు స్వాగతమిచ్చారు. బాణసంచాతో, కర్రసాము కేడుకలతో, పుర్నవంపాగి సభాస్థలి చేరుకున్నది. చాకల కొండ గ్రామస్తుల తరపున సి. రాధాకృష్ణమూర్తిగారు లక్ష్మీనరసారెడ్డిగారికి, మల్లికార్జునంగారికి ఇంగ్లీషులో స్వాగత పత్రములుసగిరి. (తెలంగాణలో యిస్తే గౌరవం తిస్తుంటా?) ఆభివృద్ధి విషయంలో పల్లె సీమలు విస్మరింపబడుతున్నవని, కాము యింకాలం వేచివుండి, లాభంకనపడనందున, కామే పూనుకున్నామని, తమ యీ కృషిలో అధికార్లు సాయకులు సహకరించవలసిందిగా కోరారు.

లక్ష్మీనరసారెడ్డిగారు మాట్లాడుతూ, గ్రామాభ్యుదయానికి పరిభుత్వమిస్తున్న పథకాన్ని పుపయోగించుకోవలసిందిగా కోరారు. స్వరాష్ట్రావతరణతో ఆంధ్రి అభివృద్ధికి ఎక్కువ అవకాశం కలిగిందన్నారు. పరిభుత్వమిచ్చే సగంగ్రాంటును పొంది గ్రామస్తులు అభివృద్ధికార్యాలు సాధించుకోవాలన్నారు. రాధాకృష్ణమూర్తిబోటి విద్యావంతులు గ్రామాలలోవుంటే అవి ఎంతో అభివృద్ధి చెందగలవన్నారు.

తర్వాత శ్రీ మల్లికార్జునంగారు ముచ్చటిస్తూ, పరిజల సహకారంలేనిదే ప్రభుత్వం ఏమిచేయలేదని, ధనావకాశాన్నిబట్టి పనులు జరుగుతుంటాయని, తక్కువ అధికారులతో ఎక్కువపనులు జరుగవలసి వున్నదికాబట్టి, అధికార్లను నిందించి లాభంలేదని, కావున పరిణామికా విజయానికి పరిఒక్కరూ కృషి కేయాలని వుద్బోధించారు.

ఉదయగిరి బి. డి. ఓ. శ్రీ రామానుజంగారు జాతీయవిస్తరణ కేంద్రాలలో ఇలాంటి గ్రామాలుంటే, ఆ ప్రణాళిక ఎంతో విజయవంతం కాగలదన్నారు. ప్రణాళిక ప్రచారాధికారి శ్రీ యఱ్ఱ. గోపాలకృష్ణమూర్తిగారు ద్వితీయ ప్రణాళికను వివరించిరి. పథానంతరం రాత్రి 9½ గంటలకు మల్లికార్జునంగారు రోడ్డు పనికి పుపక్రమణోత్సవం గావించారు. తర్వాత విందు జరిగింది.

* * *

రాధాకృష్ణమూర్తిగారి కృషిని, చాకల కొండ గ్రామస్తుల చొరవను ప్రశంసిస్తూ రోడ్డుపని పూర్తి అయ్యేవరకు మా అభినందనలను రిజర్వుచేసి వుంచుతాం.

—మా. వి.

* * *

కొత్తపల్లి ఉత్సవం

దర్శికాలూకా కొత్తపల్లి చేనేతసహకార సంఘంవారు అయిదవ చేనేత వారోత్సవాలు వైభవంగా జరిగినవి. గ్రామోత్సవం తర్వాత శ్రీ కావూరి లక్ష్మీకాంతరావుగారు అధ్యక్షత వహించిన సభలో శ్రీ కదవా వెంకటసుబ్బయ్యగారు, చేనేత పూర్వాపరాల్ని గూర్చి, చేటి క్లిష్టపరిస్థితులనుగూర్చి, మిల్లుల బాటిలనుగూర్చి, చేనేత పరిశ్రమకు జరుగవలసిన సహాయమునుగూర్చి పుపన్యసించారు. కందుకూరు పీపర్సు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ సీనియర్ యిన్స్పెక్టరు శ్రీ డి. రామలింగయ్యగారు సహకారోద్యమాన్ని గూర్చి మాట్లాడారు. సొసైటీ ప్రెసిడెంటు భూమయ్యగారు వందనసమర్పణం గావించారు.

—నరసింహం.

* * *

అత్తివరం మంత్రివర్గం!

వెంకటగిరి డిస్టీ యిన్స్పెక్టరు శ్రీ వి. జి. కృష్ణమూర్తి అధ్యక్షతన, ప్రాథమిక పాఠశాల మంత్రివర్గ సమావేశం జరిగింది. చెంచయ్యశెట్టి, పెదకాకారెడ్డి, నారాయణరావు, పంచాయితీ అధ్యక్షుడు వేణుగోపాల

—కొరవ 9 వ పేజీలో

న్యూఢిల్లీ న్యూస్

(3-వ పేజీకొతవ)

ప్రమాణస్వీకారంచేసి, డ్రాఫ్టింగ్ కమిటీలో సభ్యుడుగా కృష్ణమాచారి నియమించబడ్డారు.

ఏడు సం॥ క్రితం 1951 ఫిబ్రవరి నెలలో 'ఒక పార్లమెంటు సభ్యుని కాండక్టు' ను విచారించి పార్లమెంటుకు నివేదికను యివ్వమని వేసిన సంఘానికి కృష్ణమాచారి అధ్యక్షుడు. ఆ పార్లమెంటు సభ్యుని పేరు 'ముద్గల్'. కాంగ్రెసుపక్షానికి చెందినవాడు. విచారణ బొంబాయి కాన్సిల్ హాల్లో కృష్ణమాచారి అధ్యక్షతన జరిగినది. ఆదే కాన్సిల్ హాల్లో జస్టిస్ చాగ్లా అధ్యక్షతన కృష్ణమాచారిని యిప్పుడు విచారించారు. చాగ్లాకు సహాయపడిన అటార్నీ-జనరల్ యం. సి. సెతల్వాడే 1951-లో కృష్ణమాచారికి 'ముద్గల్' విచారణలో సహాయపడ్డాడు.

'ముద్గల్' విచారణకు కారకుడు ప్రస్తుతం ఆర్థికశాఖలో ఉపకార్యదర్శిగా వున్న పి. యస్. కాద్రిని. అదే కాద్రిని చాగ్లా కమిషనుకు కార్యదర్శి. ఆయనే చాగ్లా రిపోర్టును బొంబాయినుంచి స్పెషల్ ప్లేన్‌లో ఢిల్లీకి తెచ్చాడు.

1955, ఫిబ్రవరి 14-వ తేదీన కామర్స్ శాఖామాత్యుడుగావున్న కృష్ణమాచారి రాజీనామా చేశాడు. కాని ఆప్పుడు ప్రధాని కృష్ణమాచారి రాజీనామాను అంగీకరించలేదు.

ఈవారి, 1958 ఫిబ్రవరి 19-వ తేదీన కృష్ణమాచారి కొడైకెనాల్‌లో స్థిరపడేందుకు ఢిల్లీవదలి వెళ్లిపోయాడు.

*

క్రొత్త పోస్టాఫీసులు

1957 – 58 ఆ సంబంధించి నెల్లూరు జిల్లాలోని జనవరి ఆఖరు వరకు యీక్రింది గ్రామాలలో క్రొత్తగా పోస్టాఫీసులు నెలకొల్పబడినవి.

పొదిలె తాలూకా

ఐమనుశేరు, ఈగలపాడు.

కనిగిరి

అల్లపడియ, బుక్కాపురం, కాలవట్ల, కొండబోయినపల్లె, కోదండరామాపురం, తూమాటివారిపాళెం, వెంకటేశ్వరపురం.

కందుకూరు

అయ్యవారివెల్లె, దేవరపూడూరు, కలికివాయి, కొండసముద్రం, మాలేపాడు, వేటివారిపాళెం.

కావలి

అన్నబోయినపల్లె, చిన్నలతెవి, చలమచర్ల, గోపనపాళెం ఖండ్రిక, గానుగపెంట, లింగరాజు అగ్రహారం, పర్రపోటు, తూమ్పుపాళెం.

ఉదయగిరి

చెన్నంపల్లె, దాపరిపల్లె, ఇర్లపాడు, వందిగుంట.

ఆత్మకూరు

ఆరవేడు, గండ్లపేడు, కేతుగుంట, నుంచాలపల్లె, పెద్దఆర్మీపురం, పెరుమాళ్లపాడు, రామస్వామిపల్లె, వెంకటరావుపల్లె, మహమ్మదాపురం, పాతపాడుపురం.

కోవూరు

ఎలనంచిపాడు, కవురుగుంట, పద్మనాభునిసత్రం, పోతిరెడ్డిపాళెం, రాచెర్లపాడు, వెలంపోడు, రామన్నపాళెం.

నెల్లూరు

చింతలపూడు, పరుకూరు.

గూడూరు

పాలిచర్లవారిపాళెం, తిప్పాగుంట పాళెం, ఉదకావారిపాళెం.

సూళ్ళూరుపేట

కోగిలి, పాలమ్మారు, తిరుమూరు.

వెంకటగిరి

ప్రసన్నపల్లి, పాళెంకోట, పెరియవరం, పల్లిపేడు, పుజ్జంవారిపాళెం, వెందోడు.

రాపూరు

తూమాయి.

ఆంధ్ర కాంగ్రెసుకు రంగా ప్రభృతుల జవాబు

తిమ్మారెడ్డి అధ్యక్షతవున్న ఆంధ్రి కాంగ్రెసు పైతుపంథంలో తప్పితే కాంగ్రెసువాదుల మతేయితర పంథాలతో సంబంధం పెట్టుకోకూడదని ఆంధ్రికాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం ఢిల్లీలో అమికాశ్చర్యాన్ని కలుగజేసింది. ఈ విషయంపై మీ సమాధానం చెప్పమని ఓక కాంగ్రెసు పార్లమెంటు సభ్యుని నేము అడిగితే మౌనం వహించారు. ఆంధ్రి కాంగ్రెసు కార్యవర్గం నుండి రంగాగారికి, వారి అనుయాయులకు ఏలాంటి నోటీసు యింతవరకు రాలేదు. అటువంటి నోటీసు పై ఏ విధమైన జవాబు చెప్పేందుకు రంగాప్రభృతులు సిద్ధంగా వున్నారు. (16-2-58)

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్‌పౌడర్ & స్నో



XXన కుసుమము వంటి ఈఅపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్స్‌వారి సుదీర్ఘపరిశోధనాఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్‌వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటిఉపయోగంవల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఉపయోగించిన అతిస్వల్పకాలంలోనే వీటి గుణములు మీరు Xమనించగలరు.

వేడే వుపయోగింపుడు

విజయా కెమికల్స్-మద్రాసు

ప్రొప్రైటర్లు:- రామా యేజన్సీస్ – నెల్లూరు.

భూసంస్కరణలు

(5 వ పేజీ తరువాయి)

పరిమితుల సాధకబాధకాలు

కొద్దిపాటి భూపరిమితులను నిర్ణయిస్తే అనేక కష్టనష్టాలేర్పడగలవనీ, ప్రకృతిసిద్ధంగానే వివరీతధరల తేడాలున్న భూముల వర్గీకరణం దుస్సాధ్యమనీ, వీటి విషయంలో లంచగొండితనానికి దారి తీయగలదనీ; భాగ్యవంతులకు సారవంతమైన భూములు, పేదవారికి నిస్సారమైన భూములు లభించగలవనీ; వ్యక్తి యాజమాన్యంలో యింక బంజరుభూములు వ్యవసాయయోగ్యం చేయబడవనీ, ఎల్లకాలం అవి బంజర్లుగానే వుండిపోగలవనీ చెప్పారు. వ్యక్తిగత ఆస్తిలేని ఒక్క రష్యాను మినహాయిస్తే, కమ్యూనిస్టు రాజ్యమైన తూర్పు జర్మనీలో 250 ఎకరాల వ్యవసాయక్షేత్రాలను ప్రభుత్వం ముట్టుకోలేదనీ; కౌల్దారీ పద్ధతి ప్రవర్తింగావున్న ఈజిప్టులోకూడా కుటుంబానికి 250 నుండి 350 ఎకరాలవరకు భూపరిమితి నిర్ణయించారనీ, బంజరుభూములను సాగుచేస్తే వాటికి పై సీలింగును వర్తింపచేయలేదనీ, అంతేగాకుండా ఒక నిర్ణీతకాలంలో భూస్వాములు తమ మిగులు భూములను అమ్ముకోడానికి వీలు కల్పించారనీ; ఇతర ప్రజాస్వామిక దేశాలలో భూమిపై వ్యక్తి యాజమాన్యం ప్రోత్సహించబడుతున్నదేగాని భూపరిమితుల ప్రస్తావనే లేదన్నారు. చిన్నకమతాలను యంత్రాలతో సేద్యం చేయుటకుగాని - వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం సాధ్యం కాదన్నారు. కొద్దిపాటి భూపరిమితి నేర్పరచితే, వ్యవసాయరంగంనుండి మేధావులు, వుత్సాహవంతులు, కృషికులు నిష్క్రమిస్తారనీ, వారి స్థానాన్ని విద్యావిహీనులు, అజ్ఞానులు, దరిద్రులు ఆక్రమించగలరనీ, అందువల్ల మన వ్యవసాయం ప్రాచీనదశలోనే వుండిపోగలదనీ, యిది వ్యవసాయమునకు గొప్ప ద్రోహం చేసినట్లు కాగలదని హెచ్చరిక చేశారు.

భూముల నష్టపరిహారం

మన భూసంస్కరణ వాదులు, పరిమితికి మించిన మిగులు భూములకు నామకార్థపు నష్టపరిహారం యివ్వాలంటున్నారనీ, ఆక్రమముగా పొందిన జాగీర్లు, జమీన్లు, ఇనాములు (గ్రాంట్లు) విషయంలో నామకార్థపు నష్టపరిహారం సమంజసమేననీ, వేల ఎకరాలుండే భూస్వాముల విషయంలో క్రమానుగత పద్ధతి నష్టపరిహారం యివ్వవచ్చునని వాదించవచ్చుననీ; కాని రాజ్యాంగంలో వ్యక్తిగత ఆస్తికి పవిత్రత, హక్కువున్నప్పుడు, ఇండియా కమ్యూనిస్టు విధానం అనుసరించనప్పుడు, కష్టపడి సాగు చేసుకున్న భూములను లేక మార్కెట్టులో యెక్కువధరకు కొన్నభూములను, నామకార్థపు నష్టపరిహారం యిచ్చి కబళించడం, చట్టరీత్యాగాని లేక నైతికంగాకాని, సమంజసమెట్లా కాగలదని సర్దార్ లాల్ సింగ్ ప్రశ్నించారు. ఉక్కు - ఇనుము ఫ్యాక్టరీలలో లేక బ్యాంకులలో పెట్టుబడిపెట్టి అయిదురెట్లు లాభం సంపాదించుకోకుండా, తమ వ్యవసాయాభివృద్ధికి తెలివితక్కువగా పెట్టుబడి పెట్టడం రైతుల నేరమాఅని ప్రశ్నించారు. కౌల్దార్లకు, వ్యవసాయ కూలీలకు భూములివ్వించాలని జాతీయ ప్రభుత్వం నిజంగా వాంఛిస్తుంటే, రైతుల భూములను మార్కెట్ రేటుకు కొని, దానిని వుచితంగా కాని, వాయిదాపద్ధతిపై న్యాయమైన ధరకు భూవసతి లేనివారికిచ్చి, దేశంమొత్తం ఆ భారాన్ని మోయమని సర్దార్ లాల్ సింగ్ కోరారు. రు. 500/ల విలువగల ఇంపీరియల్ బ్యాంకు షేర్లకు రు. 1750/లు సంతోషంగా మార్కెట్ ధర చెల్లించి, జీవితభీమాకంపెనీల, యితర పరిశ్రమల వాటాదార్లకు పూర్తి మార్కెటుధర యిచ్చి, ఏముఖంతో భూమికి మార్కెట్ ధర చెల్లించ నిరాకరిస్తారని ప్రశ్నించారు. మధ్యతరగతి రైతులకు న్యాయమైన పరిహారం యివ్వించడం నాగరిక ప్రభుత్వ లక్షణమని చెప్పారు. భూములను కొనడానికి ప్రభుత్వంవద్ద డబ్బులేకపోతే భూములను ఎందుకు కొనాలని అడుగుతూ, భూవసతిలేని వారికి భూమిని కొనడానికి డబ్బులేకపోతే, న్యాయమైన మక్తా చెల్లించవచ్చుగదాయని అడిగారు. పట్టణాలలో యింటిధరలో నూటికి 20 లేక 25 వంతులమేర యిండ్లకు బాడుగలు వసూలుచేస్తుండగా, భూమివిలువకు వడ్డీ గిట్టుబాటుతో రైతులు మక్తాకోరడం పెద్దనేరంకాదన్నారు. భూసంస్కరణలు కొద్దిలక్షలమంది రైతులకేగాని వర్తించదనే వాదన సరికాదనీ, అట్లయితే ద్వితీయ ప్రణాళికవ్యయభారం తీర్చగల కొద్దిమంది మార్వాడీ కోటీశ్వరుల సంపదను ఏల స్వాధీనం చేసుకోరన్నారు.

బంధువులపేర భూముల బదిలీ

కొడుకులు కూతుండ్రపేర భూముల బదలీని నిషేధించాలని భూసంస్కరణవాదులు కేకలువేస్తున్నారనీ, జాయింటు కుటుంబాలలో సభ్యులకు ఆస్తులను బదిలీచేయడం అభ్యంతరం కారాదనీ, ఈజిప్టులోవలెనే పరిమితికిపైబడ్డ మిగులుభూమిని రైతు అమ్ముకోడానికి అవకాశం యివ్వాలని, వర్గవిభేదం లేకుండా అన్నితరగతుల ఆస్తులను ఒకే విధంగా పరిగణించాలనీ, భూమికి పరిమితులు పెట్టడం తగదనీ సర్దార్ లాల్ సింగ్ వక్కాణించారు.

కమ్యూనిజానికి దారి

సీలింగు విషయంలో సాంఘిక ఆర్థిక కారణాలకంటే రాజకీయకారణాలు ప్రాధాన్యత వహిస్తున్నాయనీ, ఇది కడకు వర్గవిద్వేషానికి దారితీసి, గ్రామీణ జీవితం కల్లోలమై పోగలదని సర్దార్ లాల్ సింగ్ చెప్పారు. ప్రజాపరిపాలనలో కొద్దిరోజులకు గ్రామీణ ప్రాతినిధ్యంపోయి, పట్టణవాసుల ఆధిక్యత హెచ్చు కాగలదనీ, తుదకు కమ్యూనిజానికి దారితీసినా ఆశ్చర్యం లేదన్నారు.

భూసంస్కరణల విషయంలో కమ్యూనిస్టు విధానాన్ననుసరించడం లేదన్నప్పుడు, యితర వృత్తుల వ్యాపారాల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయాన్ని ఒక వృత్తిగా పరిశ్రమగా భావించి, పట్టణవాసులవలెనే మర్యాదగా జీవించడానికి అనుగుణ్యంగా వుండేట్లు, సమంజసమైన లెవల్‌లో భూగరిష్ట పరిమితులు నిర్ణయించడం సముచితం కాగలదని శ్రీ సర్దార్ లాల్ సింగ్ సూచించారు.

★★★ పల్లెలు ★★★

(8వ పేజీ తరువాయి)

రెడ్డి, రామరాఘవరెడ్డిగారలు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యుక్త ధర్మములు, మంత్రివుండలి వుద్దేశ్యములనుగూర్చి — మన మంత్రుల వుపన్యాసాలకేమాత్రం తీసిపోకుండా — వుపన్యాసాలు దంచికొట్టారు. సభానంతర సహజ కార్యక్రమమైన తేనీటి విందు, ఫోటో, మిఠాయి పంపకాలు జరిగినవి.
—సుబ్బయ్య, శ్రీనివాసులు

రాపూరుకు డాక్టరులేడు

అయిదు మాసాలనుండి డాక్టరులేడు. అర్జీలు పెట్టుకున్నాము, పత్రికద్వారా విన్నవించుకున్నాము. జిల్లాడాక్టరుతో స్వయంగా మనవిచేసుకున్నాము. కాని శ్రీరాజ నం కాన్యం. ఆర్థికంగా అధోగతిలోవున్న యీ ప్రజలకు, రోగమొస్తే చెయ్యిబట్టి చూచే దిక్కుకూడాలేదు. డాక్టరులేని ఆస్పత్రి ఎందుకు? ఎత్తివేస్తే ప్రభుత్వానికి డబ్బుకలిసైనా వస్తుంది!
—వై. వి. కృష్ణారెడ్డి

పాములవారిపాళెం పాఠశాల

కొత్తూరు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డిగారిచే ప్రాథమిక పాఠశాల ప్రారంభించబడింది. ఇందుకూరుపేట బి.డి.ఓ. శ్రీ దస్తగిరిగారు అధ్యక్షత వహించారు. అవిద్యా నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధనుగూర్చి ఇందుకూరుపేట బ్లాకు సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ టి. వెంకటేశ్వర్లు వివరించారు. 70 మంది పిల్లలు పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంలో శ్రీ పాముల వెంకటసుబ్బయ్యగారు, తనకుమారుడు వెంకటరత్నంపేర, పాఠశాలకు 25 సెంట్లభూమి, దానంచేశారు. ఈ కుగ్రామంలో పాఠశాల నెలకొల్పడం ఆ పల్లీయులకు ఆనందాన్ని కూర్చింది. —పి.వి.

వెంకటగిరి రాజీనామాలు

రూరల్ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ యం. వంశెలమార్లశెట్టిగారు తన పదవికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది. వీరి రాజీనామాకు కారణాలేమిటో తెలియడం లేదుగాని, అధ్యక్షునిపట్ల అసంతృప్తితో జరిగి వుంటుందనిమాత్రం అనుకుంటున్నారు. ఇంకా కొందరు డైరెక్టర్లుకూడా రాజీనామాయిచ్చి వైదొలగగలరని వదంతిగావున్నది.

ఇటీవల మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన పసుపులేటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షతకు, పావలా సభ్యత్వానికి కూడా రాజీనామా యిచ్చారట. టవున్ కాంగ్రెస్ వలెగాక, మండల కాంగ్రెస్ నిర్జీవంగా వుండడమే కారణమన్నారు.

బోధనా శిక్షణపాఠశాల తృతీయ వార్షికోత్సవం 8 తేది జరిగింది. డాక్టర్ మస్తాన్ మల్లాక్ మొహిద్దీన్ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ మల్లాది అవధాని గారు విద్యార్థులకు హితబోధ గావించారు. విద్యార్థులకు యోగ్యతాపత్రములు బహూకరించబడినవి. రాత్రి అవధానిగారి 'నా దేశం' నాటికను విద్యార్థులు రసవంతంగా ప్రదర్శించారు.
—సి. రామకృష్ణయ్య.

* * *

చేనేత పనివారసంఘము, తాసిల్దారు సంయుక్త ఆధ్వర్యంలో చేనేత సప్తాహం జరిగింది. ఊర్థయభూమి ప్రెసిడెంటు మంగపతి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు. వుత్సవానంతరం జరిగిన సభలో చేనేత కార్మికుల కష్టములనుగూర్చి శ్రీ గా కాలూశ్రీ, విశ్వనాథం చెంగయ్యగారలు; పెద్ద ప్రణాళికనుగూర్చి హరిజన కాపనసభ్యుడు శ్రీ అల్లం కృష్ణయ్య, పెద్దనిధి ప్రోగ్రాముల అమలు జరుపడములోవున్న లాభనష్టములను గూర్చి సంఘకార్యదర్శి శ్రీ టి. ఈశ్వరదాసుగారలు చక్కగ వుపన్యసించిరి. సభానంతరం తేనీటి విందు జరిగింది.
—ఓ. వి.

శ్రీశైలానికి నాలుగు లక్షలమంది యాత్రీకులు

మార్కాపురం స్టేషన్లో ప్రయాణీకుల అవస్థ

ఈ సంవత్సరం శివరాత్రికి దాదాపు నాలుగు లక్షలమంది యాత్రికులు వచ్చారు. అందులో సుమారు రెండులక్షల మందైనా మార్కాపురం స్టేషన్‌లో దిగివుంటారు. కాని వారు శ్రీశైలానికి పోవుటకు తగినంత రవాణాసౌకర్యం లేనందువల్ల, బండ్లలో, బస్సులలో అక్కడక్కడ దిగి పోవలసి వున్నందున, ప్రయాణీకులు నానా అవస్థల పాలయ్యారు. ఈ ప్రయాణ యిబ్బందులకు తోడు త్రాగుటకు నీరుకొరత, స్నానము నీరు నాలుగణాలవంతున కొనికూడా త్రాగినట్లు చెప్పుకుంటుండినారు. మార్కాపురం స్టేషన్‌లో తలదాచుకొనుటకు నీడలేక, నీటి సౌకర్యంలేక ప్రయాణీకులు బాధపడ్డారు. రాయవరం పంచాయితీబోర్డు తరపున మేము, ట్రాఫిక్ యిన్స్పెక్టరు, స్టేషన్ మాస్టరు, తాడివారిపల్లె సబ్ యిన్స్పెక్టరు గారలు ప్రయాణీకులకు సేవచేశాము.

మార్కాపురంస్టేషన్‌నుండి శ్రీశైలానికి 8 గవర్నమెంటు బస్సులున్నవి. కోటా ప్రకారం సంవత్సరంలో యాత్రీకులు యీ స్టేషన్‌లో దిగుతుంటారు, వారికి తగిన వసతులు లేవు. రైల్వే శాఖవారు తగిన ఏర్పాట్లు చేయవలెను.
—గాయం కృష్ణారెడ్డి
అధ్యక్షుడు, రాయవరం పంచాయితీ

నెల్లూరులో ఉత్తమ తరగతి కాఫీ భోజన
వసతి గృహము
హోటెల్ గోకుల బృందావన్
బృందావనము * నెల్లూరు
ఆధునిక సౌకర్యాలతో గదులు - కారులు నిలుపుటకు
చోటు - వెన్నెలవిందులకు మిద్దెపైతోట
మా ప్రత్యేకత ఒక్కసారి దర్శించండి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 118 of 57. S. E. S. 358 of 56
మిత్తూరు అన్నపూర్ణమ్మ —వాది.
శ్రీపొట్లూరు వెంకట్రామయ్య —ప్రతివాది.
యీ క్రింది ఆస్తిని పైకోర్టువారిచే బహిరంగ
వేలం తా 24—2—1958 తేది యేలము వేయ
బడును. కోటపల్ రిటిస్ట్రరులో చేరిన కూడూరు
తాలూకా వుత్తమ నెల్లూరు గ్రామంలో ప్రతి
వాది స్వాస్థ్య అనుభవము గల సె 31 వ పట్టా
పర్వే నె 8/5 మాగాణి ఎకరం 0—22 సెంట్లు. క్రయం రూ. 220/- లు.
—కె. వి. సుబ్బారావు, వాదిఅడ్వకేటు.

పసిరికలు—
—కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.







కేరళ పర్యటనానుభవములు—5

పాక్షిక పాలన, బంధుప్రీతి, అవినీతికార్యాలు!

శ్రీ జి. సి. కొండయ్య

కేరళలో కమ్యూనిస్టు కమిటీల రాజ్యం ఒకవైపు, మరొకవైపు పాక్షిక పరిపాలనతో, కమ్యూనిస్టేతర ప్రజల స్థితి రోజురోజుకు భయానకంగా వుంటున్నది. ఉదాహరణకు, కేరళ యూనివర్సిటీ సెనెట్‌కు కేబరుమండి యిరువురు సెనేటర్లను ఎన్నుకోవలసివుండెను. కేరళలోని నెయ్యిన్ని చిల్లర రిజిస్టర్డు కార్మిక సంఘాలు యిందులో ఓటర్లవుతారు. కాని తన ఆధీనంలోగల యూనై చిల్లర సంఘాలకు మాత్రమే ఓటింగుహక్కు కల్పించి, సెనేట్ ఎన్నికలు జరిపి, ఆ రెండు సెనెట్ స్థానాలను కమ్యూనిస్టులు కాజేశారట. దీనికి నిరసనగా రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, కాంగ్రెసు, ప్రజా సోషలిస్టుల యాజమాన్యాన గొప్ప కార్మిక ప్రదర్శనం జరుగడం నేను స్వయంగా తిలకించాను. ఈ విషయమై శ్రీ శ్రీకాంత నాయర్ గారితో మాట్లాడినప్పుడు, కమ్యూనిస్టుల ప్రాబల్యంలోలేని కార్మిక సంఘాలను స్వాధీనంచేసుకొనను, అధికార పక్షపాతమే కాకుండా బెదరింపులు, హింసాకాండకు బహిరంగంగానే ప్రభుత్వం పూనుకుంటున్నదని చెప్పారు. ఇలాంటి సంఘటనలను ఎన్నైనా పేర్కొనవచ్చును.

బంధుప్రీతి

పాక్షిక పరిపాలనతోడు బంధుప్రీతి, బంధుపక్షపాతం కూడా సమ్మిళితమైనది. న్యాయశాఖామంత్రి శ్రీ కృష్ణయ్యర్ భూ సంస్కరణల చట్టం ప్రవేశం కాకముందే తన ఆస్తిని తన కుటుంబ దేవతపేర ఒక ట్రస్టు క్రిందమార్చి, భూసంస్కరణలబిల్లునుండి తప్పించుకో జూస్తున్నాడు. భూసంస్కరణల చట్టం ఆలస్యం కావడానికిదే కారణమట. అదే రకంగా విద్యాశాఖామంత్రి శ్రీ ముండస్సరీ తన పేరనల్లుని యాజమాన్యాన వుండే తిరుచ్చూర్‌లోని కరెంటు బుక్‌షాప్‌కు ఒక లక్షచిల్లర రూపాయలమేర టెక్స్టుబుక్ కంట్రాక్టు యిప్పించాడనీ, లైబ్రరీలలో యీ బుక్‌హౌస్ ప్రకటించే పుస్తకాలు పెట్టకపోతే ప్రభుత్వగ్రాంటులు రద్దవుతాయని బెదరిస్తున్నట్లు పత్రికలు బహిరంగంగా ప్రకటించాయి. కటక్ మెడికల్ కాలేజీలో కేరళకు రెండుసీట్లు ప్రత్యేకిస్తే ఒకటి విద్యామంత్రి కూతురుకు యివ్వబడింది. ఈ విషయమై అసెంబ్లీలో ప్రశ్నిస్తే కూతురును తండ్రి చదివించుకోవాలికదా అని సమాధానమిచ్చారు.

అవినీతి

వీటన్నిటికి తోడు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంలో అవినీతికూడ పెచ్చుపెరిగిపోయింది. ఉదాహరణకు, ఆంధ్రనుండి కొనుగోలుచేసిన బియ్యం, మార్కెట్ రేటుకన్నా హెచ్చుధర యిచ్చికొన్నారనీ, యిందులో కమ్యూనిస్టువ్యాపారుల లాలూచీ వుందని అంటున్నారు. అధిక ధరలకుబియ్యం కొనడం పొరపాటు అని ఆహారమంత్రిగారే ఒప్పుకున్నారు. గతంలో రు. 60/-లు ధర పడిన బస్‌స్టాండు స్థలాన్ని నేటి కేరళ ప్రభుత్వం రు. 840/- లకు కొన్నదనీ, అది ఒక కమ్యూనిస్టు సభ్యునిది కావడమే కారణమనీ, అందులో సగం పార్టీఫండుక్రింద తీసుకున్నారనీ, శాసనసభ్యుడు శ్రీ టి. ఓ. భావా, కుమారపురం బహిరంగసభలో వెల్లడించారు. అణుశక్తి వుత్పాదక ఖనిజం ఇల్‌మినైట్‌ను ఒక మధ్యవర్తిద్వారా అమ్మించి ఒక మంత్రి అర్ధలక్ష కమిషన్ కాజేశారని కేరళ ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. మంత్రి థామస్, బస్సుల కొనుగోలులో పెద్దమొత్తం కమిషన్ కాజేశాడట. కమ్యూనిస్టులు, తమమంత్రివర్గంద్వారా తమ స్నేహితులకు బస్ పర్మిట్లు, బియ్యం డిపో కోట్లు, వ్యాపార లైసెన్సులు, ఇండ్ల స్థలములు విరివిగా యిప్పిస్తున్నారు. కమ్యూనిస్టు శాసన సభ్యులు ఎప్పుడూ ఎవరినో ఒకరిని వెంటవేసుకొని సెక్రటేరియట్‌లో తిరుగుతూవుంటారు. తమకు తలవంచని అధికారులను బదిలీచేయించడం, గ్రేడు తగ్గించడం పరిపాటి అయింది. ఏవో క్రొత్తపథకాలు వేసి, వాటి నిర్వాహణ ప్రజలపరం చేస్తున్నామని చెప్పి, వాటిని కమ్యూనిస్టు సంఘాలకు యిచ్చి లక్షలాది ధనం ముట్టచెప్తున్నారు. స్థిరమైనప్రభుత్వం కేరళలో లేకుండుట బట్టి, ఏండ్ల తరబడి సాంఘికబాధ్యంగా వ్యాపించిన లంచగొండితనమును వెంటనే రూపుమాపడం దుర్లభమని ముఖ్యమంత్రి కామ్రేడ్ నంబూద్రిపాద్ గారే అంగీకరించక తప్పిందికాదు.

మంత్రి నీతిబాహ్యత

కేరళ కమ్యూనిస్టుప్రభుత్వ అవినీతి, బంధుపక్షపాతం వగైరా అవలక్షణాలు, మంత్రులు బహిరంగంగా వ్యభిచార కలాపాలలో పాల్గొనడముతో, చరమదశ నందుకొన్నవి. మంత్రి శ్రీ చాకో ప్రభుత్వకారులో వెళ్లి ఒకరాత్రి ఒక యువతితో ఇరుంజల్‌గుడా రహదారి బంగళాలో గడిపినాడట. ఈ విషయమై మంత్రి శ్రీ అచ్యుతమీనన్‌ను ప్రశ్నించితే అది వ్యక్తిగత విషయమని చెప్పారు. న్యాయశాఖామంత్రి శ్రీ కృష్ణయ్యర్‌ను యీ విషయమై ఢిల్లీలో ప్రశ్నించగా, దానికి సమాధానమిస్తూ, మంత్రులకు వ్యక్తిగతాలను దర్యాప్తు చేయడానికి కూడా హక్కుగలదనీ, ఆట్టి విషయాలలో ఎవరూ ప్రశ్నించ వీలులేదనేశారు.

మాటలకు చేతలకు సామ్యంలేదు

కేరళలో కమ్యూనిస్టుల మాటలకు, చేతలకు, ఎక్కడా సామ్యంలేదు. ప్రచారం కోసం, తమ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ తయారుచేసామన్నారు. కాని బడ్జెట్ధనం చాలక ఏడుకోట్ల రూపాయలు బ్యాంకు నిల్వలు ఖర్చయిపోయినవనీ, ప్రభుత్వనిర్వాహణకే డబ్బు చాలడంలేదని విజ్ఞప్తులు చేస్తున్నారు. తాము అధికారానికివస్తే, సుఖసంపదలు కలుగుతుందని ఆరచేతిలో వైకుంఠం చూపారు. తీరా కమ్యూనిస్టు ప్రభుత్వం వచ్చినతర్వాత బియ్యంధర పెరగడంతో ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యాపించింది. దీనిని సర్దుకొనుటకే మంచిబియ్యం కావాలంటే ధర అధికమనీ, కాబట్టి కృత్రిమబియ్యం తినమని ప్రజలకు విజ్ఞప్తులు చేయడం ప్రారంభించారు. కృత్రిమ బియ్యానికి 'అగ్రోనీస్' అనిపేరు. యీ బియ్యం తినడానికి ప్రజలు ఒప్పుకోవడంలేదు. కనుక కృత్రిమబియ్యం వారకం విజ్ఞప్తులు ఎగతాళిగా పరిణమించి కమ్యూనిస్టులకు 'కామ్రేడ్ అగ్రోనీ' అని మారుపేరు పెట్టడం జరిగింది. కామ్రేడ్ అగ్రోనీఅంటే కమ్యూనిస్టులు భుజాలు తడుముకున్నట్లు ఎగిరిపడుతున్నారు. ఇట్లా ప్రజల అసంతృప్తి చరమదశకువచ్చి దీనిని ప్రతిఘటించడం కమ్యూనిస్టులకు దుస్సాధ్యమవుతున్నది. (సశేషం)

శ్రీ దుర్భా రామమూర్తిగారి

'హామ్లెట్' ఆంధ్రీకరణము

—కావలి కళాశాలలో పఠనం

వి. ఆర్. కలాశాల ఆంగ్లశాఖాధ్యక్షులు శ్రీ దుర్భా రామమూర్తిగారు ఎం. ఏ. గవర్నమెంటు సాహిత్య అకాడమీవారు కోరగా తాము రచించిన హామ్లెట్ ఆంధ్రీకరణమును కావలి కళాశాల వర్డ్సువర్త్‌క్లబ్ (Words worth Club) పక్షమున 2 తేది ఆదివారం నాడు అధ్యాపక విద్యార్థి సమావేశమున చదివి వినిపించిరి. శ్రీ పమిడిముక్కల సత్యనారాయణ, బి.యే. బియల్. గారు సభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ రామమూర్తిగారు మాట్లాడుచు షేక్స్పియర్ నాటకములు ప్రపంచ సారస్వతమునందు అగ్రస్థానమలంకరించియున్నవనియు, వానిలో హామ్లెట్ వుత్తమోత్తమ విషాదాంత నాటకముగా గణింపబడుచున్నదనియు, విబుధ జనులవలన విన్నంత కన్నంత తెలియవచ్చినంత తేటపడుననియు చెప్పిరి. దేశకాలపాత్రములచే సార్వత్రిక సంస్కృతికి చెందినవయ్యును షేక్స్పియర్ నాటకములు మానవ ప్రకృతి చిత్రణముచే విశ్వజనీనములై దేశకాలములనతిక్రమించి అన్నిదేశములందును అన్నికాలములందును సాహితీప్రియులందరును చదివి రసగ్రహణముచేయుట కగియున్నవనిరి. షేక్స్పియర్ నాటకాంధ్రీకరణములు రసజ్ఞులైన ఆంధ్రపాఠకులు చదివి యానందింపగలరనియు తాము మరికొన్ని నాటకము లాంధ్రీకరించు చున్నామనియు చెప్పిరి.

ఆవల శ్రీ రామమూర్తిగారు ఆంధ్రీకరణమునుండి కొన్ని ప్రధానఘట్టములను అనర్గళ ధోరణిలో అక్కడక్కడ మూలమును జ్ఞప్తిపరచుచు భావస్ఫోరకముగా మూడున్నర గంటలసేపు చదివి వినిపించిరి.

పఠనానంతరము కావలి కలాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ భుజంగరాయశర్మ ఎం. ఏ. గారును, ఆంగ్లోపన్యాసకులు శ్రీ మాధవరావు ఎం. ఏ. గారును, ఆంధ్రీకరణమును ప్రశంసించుచు రచన ప్రౌఢమై ప్రసన్నమై స్వతంత్ర నాటకమువలె నడచినదనిరి.

అన్నిరకాల పుస్తకాలు, పత్రికలకు
జనతాబుక్‌స్టాల్
బస్టాండ్
గూడూరు – నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

ఆనంవారి పెళ్లి

అర్ధగంటలేటు యాకారణముచేత
ఆగినాయి మొన్న అచ్చుబళ్ల,
స్వంతపేపరైతె సరిచేసుకోవచ్చు
ప్రతిది తిరిపమాయె పాత్రుబతుకు.

ఆనంవారి పెళ్ళి యంశాన్ని గురించి
ముక్తసరిగ రెండు ముక్కలేస్తి
పోయినశిదవ, బాన్ని పొడిగించి యింకాస్త
విన్నవిస్త చెవికి విందుజేస్త.

ఏనవాళ్లో, మనరు శానోళ్లో, పున్నోళ్లో,
శేనివాళ్లో యెవ్వరైన పోస్టల్లో
యిన్విటేషనొస్తె యెగనొస్టైబాపత్తు
మంది గాదు, పోతి ముందుగానె.

ఎక్కడి ఫోటోగ్రాఫ
రెక్కడిమోటారుకార్ల రెక్కడిపోలీ
సెక్కడ జనమెక్కడి పెం
డ్లెక్కడిసిబ్బంది! మీరు నేమనిచెపుదున్.

అందఱు నవమన్మథులే
అందఱు రసికావతంసు లందఱు కవులే
అందఱు గౌరవనీయులె
మందుండేలేదు పెళ్ళి మంటపమందున్.

ఇంద్రసభవోలె, అవ్‌డికాం గ్రేసుపోల్కి,
రాజసూయాగమట్లు విరాజమాన
మై వివాహమహోత్సవ మతిశయిల్లె
పలుపలురకాల కాంగ్రెసు భక్తవద్దతులతో.

నేను శోనిపెళ్ళి నెల్లూరుజిల్లాలో
నుండదంటె తప్పనొప్పుకోక
యేనుజూడలేదు యీలాంటిపెళ్ళిళ్ళు
యింతవఱకు తెల్గుప్రాంతమందు.

పాతనాటిరెడ్లు, పంటోరు వాకకైన
కారణమున యీగయుగాలనుండి
పేరుకున్నలిడ్లు పెదపెద్దరెడ్లల్లా
సర్లుకుంది కొంత సర్దుకుంది.

ఏయుగంలో యెవ్వడేర్పాటుజేశాడో
కులమతాలు! వాడికొంపదియ్య
యిండితూకు రానపుండయ్యినూర్పుంది
మానదంల నేస్తు మందుప్రమాకు.

అందులొట్లోలేరు యమ్మాయి యబ్బాయి
అందుచేత మాపు యాస్థపరిగ,
ఎవరిముక్కు ముఖను యేరితిగుండేది
విశదపరుపమాకు వీలుపళ్ళ.

వంటశాలజూదివచ్చాను, యయ్యోమి
శాయగూర్లు! గుండె గాబరైంది
మాకు జ్ఞప్తికొచ్చె మాయాబజారు పై
స్కాపు శాలుబెట్ట చోటులేదు!

పట్టుకొచ్చి కోళ్ళ పొట్టేళ్ళ సరిచేస్తె
అది పలావు దానికర్థముంది,
విజిటబుల్ పలావు చేసేమిచెయకేమి?
మానుకుంటె వచ్చె న్యూనతేమి!

ఏ. సి. రెడ్డి చిన్నకేర్పాటుకేశాడు
వ్యగ్రహంలో, పోయిరి చాలమంది
ప్రముఖులటకు, శాకపాకాలుయేమైంది
వర్తమానమింతవరకురాల.

ఆంధ్రనాయకులకు, ఎసమాన శౌర్యగాం
భీర్యనిధికి, క్షత్రశుభ్రీకరునకు
నీవు కోడలైతె నీజన్మ సుకృతమ్మ
అమ్మ! శైల్ల! యింతయంతగాదు!

అరకప్పు కాఫీ

బట్టెపాటివారి భవనంలో యరకప్పు
కాఫీ తాగిగతలికి కర్చుమెుగము
తిరిగి కూలబడితి, తెరియించె మాజిహ్వ
ఏమిపనితవమ్మ! ఎంతకేష్టు!

డాక్టరు పి. సి. రెడ్డి

చెయ్యిబట్టిచూచె చెప్తావుగోగాలు!
వానిగూర్చితావు పక్కనూత్తొ!
అల్లిబొల్లిమాట లలవాటుబిడ్డట్ల,
పైసగూడ బెట్ట పి. సి. రెడ్డి?

వెన్నెలకంటి రాఘవయ్య

పట్టి విడపునోరు, వాకేసిరీరాల
రాఘవయ్యకు, యాంధ్రరాష్ట్ర మొచ్చె
పారి కమ్యునిష్టుపామాగ్రజ్యమాడ్దంట!
పలకరిస్తె వసరి పాతుపేది!

శ్రీమద్రామాయణము

(2-వ పేజీకొనవ)

పతనమునకు చేయవలసిన ప్రయత్నమును గూర్చి యోచించిరి. రాముఁడు సుగ్రీవునితో “వానరాధిపా! మనము వెంటనే కిష్కింధకు పోవుదము. నీవు ఒక్కఁడవుపోయి వాలిని కయ్యమునకు పిలువుము. నేను లక్ష్మణుఁడు పొదలమాటున పొంచియుండి నీవు వాలి పోరుసల్పునప్పుడు నేను వానిని బాణముతో కొట్టెదను.” అని యుపాయమును చెప్పఁగా సుగ్రీవుఁ డంగీకరించెను.

తరువాత ముగ్గురు బయలుదేరి కిష్కింధా పురముచేరిరి. రామలక్ష్మణులు దాఁగియుం డిరి. సుగ్రీవుఁడు మాత్రము ముందునకు సాగి వాలిని కయ్యమునకు పిలుచుటకై ఆకాశము పిక్కటిల్లునట్లు సింహనాదము చేసెను. వాలి యా బెట్టిదంపు టులుకు విని ఉగ్రుఁడై యుద్ధమునకు సంసిద్ధుఁడై ఉదయించుచున్న సూర్యుని పగిది తేజరిల్లుచు కోటవెలుపడివచ్చెను. వాలి సుగ్రీవులకు భయంకరమైన ఘోర యుద్ధము జరిగెను. అప్పుడు రాముఁడు విల్లును కరమునఁ బూని వాలి సుగ్రీవులను దిక్ప్రమచెంది చూచుచుండెను. ఇరువు రన్నదమ్ములు నొక్క పోలికతోనుండి ఒకేవిధమైన యుద్ధరీతుల పోరుచు అశ్వనీదేవతలవలె నున్నవారిలో ఎవ్వఁడు సుగ్రీవుఁడో పోల్చుకొనలేక రాముఁడు ప్రాణాంతకమైనబాణమును వద లిన ఎట్టి అపాయము సంభవించునోయని భయపడి అమ్మును విడువలేదు. అంతలోపల వాలి సుగ్రీవుని బాగుగా చిదుకకొట్టెను. సుగ్రీవుఁడు వాలిదెబ్బలకు మిక్కిలి గాయపడి ఒడలంతయు రక్తసిక్తమైయుండ కడు దస్సినవాఁడై రాముని కానక నిరుత్సాహముతో నిస్పృహచెంది దిక్కుతెలియక పోరఁజాలనివాఁడై వెనుకకుమఱలి లంఘించి ఋశ్యమూక పర్వతముచేరెను. తరువాత రామలక్ష్మణులు దుఃఖాక్రాంతుఁడైయున్న సుగ్రీవుని చేరిరి.

రాముఁడు తనకు తోడ్పడక మాట తప్పెనని కపిరాజు క్రోధముతో రాముఁడు వచ్చినను తలయెత్తిచూడక దీనముగా, “ఓ రామా! నీ ప్రతాపమును వాకర చూపి నన్ను నమ్మించి మోసగించితివి. వాలి నా ఒడలు హూణము చేయుచుండ చూచుచుంటివి దీని వలన నీకేమిలాభము? నీకు వాలిని చంపుటకు ఇష్టములేనియెడల నాకు ముందుగా చెప్పి యుండవలెను. అట్లయిన వాలి పరాక్రమము నెఱింగిన నేను వానిజోలికి పోయియుండను. నేను చావుదెబ్బలను తినకయుండెదను. కడకు ఎట్లో ప్రాణములతో బయటఁబడితిని.” అని నిష్ఠురములాడెను. దీనుఁడైన కపీంద్రుని మాటలకు రాముఁడు మిక్కిలి జాలినొంది మృదువైన మాటలతో, “సుగ్రీవా! శాంతింపుము. నేనేల బాణము విడువకపోతినో చెప్పెదను వినుము. నీవును వాలి నొక్కపోలిక గలవారై, ఒకేరకము వేషమును, ఒకేరకపుఁ బట్టములను దాల్చియున్నారు. మీయిరువురి ఒడ్డు, పొడుగు, నడకతీరు, కంఠస్వరము, మగఁటిమి నొకరీతిగానుండి నాకు భేదము కన్పడలేదు. మీ రిరువురు జగడమాడుచుండ ఎవరు వాలియో, ఎవరు నీవో తెలియక కలవరపడితిని. తిరుగులేని నాబాణము విధివశమున వాలికిబదులు నీపై ప్రయోగించితినేని నీవు మృతినొందిన యెడల నాకే మోసముకదా? అట్లయిన నన్ను లోకము నిందింపదా? శరణుజొచ్చిన నిన్ను సంహరించుట నాకు పాపముకాదా? నేనిప్పుడు నీ అపూర్వ సాహాయ్యము కాంక్షించియుండలేదా? కాన సుగ్రీవా! నన్ను సందేహింపకుము. క్రోధము మాని మరల యుద్ధమునకు సిద్ధపడుము. నేను ఈమారు తప్పక వాలిని పరిమార్చెదను.” అని చెప్పి తమ్మునిఁ జూచి, “లక్ష్మణా! పుష్పించియున్న నొకతీఁగను గోసితెచ్చి సుగ్రీవుని మెడను మాలగా నలంకరింపుము. అప్పుడు నేను వాలి సుగ్రీవుల యుద్ధమున సుగ్రీవుని సులభముగా పోల్చుకొనఁగలను” అని చెప్పఁగా లక్ష్మణుఁడు ఒక పూలతీఁగను తెచ్చి కపిరాజు మెడలో వేసెను. సుగ్రీవుఁడు ఈ తడవ ఉత్సాహపూరితుఁడై మరల అత్యంత ధైర్యసాహసములతో రాముని మాటలందు నమ్మకముంచి ప్రకాశవంతముగా తేజరిల్లుచు రెండవతడవ యుద్ధమునకు కిష్కింధకు బయలుదేరెను. రామలక్ష్మణులు వాని వెంబడించిరి. (సశేషము.)

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

గృహనిర్మాణ ముహూర్తం

ఫిబ్రవరి 28 తేదీ యుక్తమైన ముహూర్త దినం.

వివాహ ముహూర్తం

ఫిబ్రవరి 23 తేదీ శుభప్రదమైన ముహూర్త దినం.

విళంబి సంవత్సరమున

శాస్త్రీయశైలిలో నిర్దుష్ట గృహనిర్మాణ ముహూర్తములు లేవు.

ఫిబ్రవరి తిథులు

22 శని	చవితి	రా 3–57 గం. వ.
23 ఆది	పంచమి	తె 5–42 గం. వ.
24 సోమ	షష్ఠి	పూర్తి.
25 మంగళ	షష్ఠి	ఉ 7– 9 గం. వ.
26 బుధ	సప్తమి	ఉ 8–18 గం. వ.
27 గురు	అష్టమి	ఉ 9–10 గం. వ.
28 శుక్ర	నవమి	ఉ 9–10 గం. వ.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణి దివ్యౌషధి

మా “భువనేశ్వరి” గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, కుష్ఠువాతం, చప్పి, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధమునే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు – యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

‘ఆయుర్వేదకేసరి’ - ‘వైద్యవిశారద’ ‘కవిరాజ్’ కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ల్పీను వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 లు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును



★ ఆంధ్రభావతరంగాలు ★

(మొదటి పేజీ తరువాయి)

మా వెన్నెలకంటి రాఘవయ్యగారికి కూడా కొంత రాజ్యపరిధిమీద అభిప్రాయం వుండినదిగాని, ప్రయత్నాలు ఫలించినట్లు లేదు. రాష్ట్రికౌన్సిల్ కంటే, స్టేట్ కౌన్సిల్ రాఘవయ్యగారి ఆదివాసీసేవకుగాని, రాజకీయ ఆలోచనలకుగాని, తగినదని మా అభిప్రాయం. కాని నిర్ణయం జరిగిపోయిన తర్వాత ఏమనుకుంటే ఏమిలాభం.

* * *

డాక్టర్ సంజీవరెడ్డి

ఏడుకొండలస్వామి ఆశీర్వాదబలం ఆంధ్ర ముఖ్యమంత్రికి అన్నిటా వుండనే వుంటున్నది. ప్రతిమాసం వందలమైళ్ళ దూరాన్ని పరకు చేయకుండా వచ్చి తనను సేవించే భక్తునిపట్ల వెంకటేశ్వరుడు కటాక్షించడాన్ని ఎవ్వరూ ఆక్షేపించలేరుకూడా!

సంజీవరెడ్డిగారి సృష్టి అయిన తిరుపతి విశ్వవిద్యాలయం, ఆంధ్రముఖ్యమంత్రికి అభ్యర్థి పురోహితుడుగాగల తిరుపతి విశ్వవిద్యాలయం, 442మంది విద్యార్థులకు ప్రప్రథమంగా డిగ్రీలిచ్చిన సందర్భంలో, శ్రీ సంజీవరెడ్డిగారికి డాక్టర్ ఆఫ్‌లాస్ (ఆంధ్రపత్రిక అనువాదకుని మాటలలో – ధర్మశాస్త్ర పండిత పట్టం) యిచ్చి గౌరవించడం జరిగింది. ఈ పట్టాన్ని పొందుటకు ఆయన అర్హుడా కాదా అనేది వేరే విషయం. కాని అధికారంలో వున్నప్పటికంటే, లేని సమయంలో యిలాంటి గౌరవాలు జరిగితే, యిచ్చిన విశ్వవిద్యాలయాలకు, తీసుకున్న వ్యక్తికి విలువవుంటుంది.

* * *

శ్రీ కాళేశ్వరరావు

ఆంధ్రశాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి 78వ జన్మదినోత్సవం విజయవాడలో వైభవంగా జరిగింది. డాక్టరు పట్టాభిసీతారామయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు, చెరుకువాడ వృద్ధులు పెద్దలు "శతాయుష్మాన్ భవ" అని దీవించారు. అసలు కాళేశ్వరరావుగారే తాను నూరేళ్లలోగా మరణించదలచలేదన్నారు.

అధికారానికి వస్తేగాని నాయకుల విలువను గుర్తించలేని దౌర్భాగ్యస్థితిలో మన ప్రజలుంటున్నారు. దాదాపు 40 సంవత్సరాలుగా ఆంధ్రలో పేరుపొందిన వ్యక్తిగా వుంటున్న శ్రీ కాళేశ్వరరావుకు, యిన్నిరోజులు లేకుండా, ఇప్పుడు జన్మదినోత్సవం బ్రహ్మాండంగా జరిగినదంటే మన ప్రజల అధికార పూజా మనస్తత్వానికి నిదర్శనంగా వుంటుంది.

కాళేశ్వరరావుగారు ప్రథమశ్రేణి దేశభక్తుడు, రచయిత, హాస్యపూరితంగా ఉపన్యాసాలు చేసేవక్త. ప్రజోద్యమాలను, వర్గ సంఘాలను ప్రోత్సహించేవ్యక్తి. ఇంత ముసలితనంలోకూడా యువజనులను ఆకర్షించగల శక్తి వారిలో వుండడం విశేషం.

"నేను విజయవాడను కేశాను. నన్ను విజయవాడ చేసింది" అన్నారు శ్రీ కాళేశ్వరరావుగారు. అది నిజమే అయినా, ప్రస్తుతం స్పీకరును చేసిందిమాత్రం సంజీవరెడ్డిగారు. పంచను ఏనాడూ వదలలేదుగాని, మనసు మార్చితే మార్చివుండవచ్చు. ఇంతకాలాన్నుండి ఏ పదవూ వరించలేదు, యిప్పుడిదో ముసలితనంలోనైనా కలిసివచ్చింది. కాళేశ్వరరావుగారిని మంత్రి చేయుటకు కాంగ్రెసు అధ్యక్షుడుగా డాక్టర్ పట్టాభిగారి పలుకుబడి కూడా పనికిరాలేదంటే, కాళేశ్వరరావు ఎంత అదృష్టహీనుడో తెలుస్తుంది.

మనిషిలోని వుత్సాహంచూస్తే కాళేశ్వరరావుగారు 78 ఏండ్ల వారనిపించరు. వారు వంద సంవత్సరాలుగాదు, 120 సంవత్సరాలు జీవిస్తారు. వారికి మా అభినందనలు.

ఇదీ లోకవృత్తం

(4-వ పేజీ తరువాయి)

అమెరికా వెళ్ళి, నానాఅగచాట్లు పడి, అందరినోళ్ళల్లోనానీ, చివరకు అక్కడనుంచి అంతో – ఇంతో మనకు సాయందొరికే సమయానికి కృష్ణమాచారికి స్వస్తి వాచకం చదువబడుతున్నది. అందుకు హేతుభూతంగా ముంధ్రాగొడవ వచ్చిపడింది. అంతే.

ఒకనాడు (ఎంతో కాలం క్రిందటగాదు) పెట్టేబేడా సర్దుకుని మంత్రిత్వాన్ని వదిలేసి వెళ్ళిపోతానంటే, బ్రతిమలాడించుకుని, మళ్ళీ కట్టిన మూటలన్నీ విప్పుకుని వుండిపోయిన వారు నేడు తరలిపోక తప్పదంటే. లాంఛనానికి ఆయనను "డిస్మిస్" చేయవద్దని తంతెల పడి వచ్చినప్పటికీ, బహిరంగ రహస్యమేమనగా, మంత్రిత్వంనుంచే గాక, రాజకీయములనుంచే కృష్ణమాచారి విరమించదలచిన స్థితి ఏర్పడింది.

ఐతే, స్వయంగా బుద్ధిపూర్వకంగా రాజకీయాలను విరమించుకునే శక్తిని కృష్ణమాచారికి భగవంతుడివ్వగలిగితే తిరిగి ఆ మేధావిని, కార్యకుశలుని రాజకీయాలలోకి తెచ్చే శక్తిని, నమ్మతీసికూడా ప్రజలకు భగవంతుడియ్యగలడు.

కృష్ణమాచారి పోకడ దక్షిణాది కాంగ్రెసు రాజకీయాలలో కొంత మార్పును తేవచ్చును. నాదారుకు ఢిల్లీలోని పట్టుగొమ్మ పోయిందనుకోండి. దీనిఫలితంగా ఏమేమి జరుగనున్నదో చూడవలసియున్నది.

• • •

డల్లెస్ ఒక మెట్టుదిగినాడు. అగ్రరాజ్య ముఖ్యుల సభకు ప్రాతిపదికగా విదేశాంగ మంత్రుల సభ ఆవశ్యం కావలసిందేనని పట్టుదల లేదన్నారు. మాక్మిలన్ కోరింది వరమే.

రష్యా పంపిన క్రొత్త రాయబారితో గైర్ మామూలీ పద్ధతిన చాలాసేపు అమెరికా అధ్యక్షుడు సంభాషించినందున, ఉభయపక్షాల విశ్వశాంతి ప్రయత్నమున కిదొక సంకేతం అని విమర్శకులంటున్నారు.

ఏది ఏమైనప్పటికీ, ఇదివరకే మేము సూచించినట్లుగా, అగ్రరాజ్య ముఖ్యుల సభకు దీర్ఘవాయిదా వేసేవీలులేదు.

జపాన్‌లోకూడా, బ్రిటన్‌లోవలె, ఆటంక శక్తిద్వారా యంత్రాలను నడిపించే పద్ధతిని కనిపెట్టినారట. ఔను! సైన్సు అనగా తెలివి. అది ఒకరబ్బసొమ్మా? ఇక లేదు మనకు శ్రీరామరక్ష!



కొండయ్య తన వయస్సుకి తాను తెలివైనవాడే. తన తండ్రి అంత మోతుబరి కాకపోయినా ఏదో వున్నవాడే. ఆయనగారి డబ్బంతా ఇంట్లో దాచిపెట్టాడని తనకు తెలుసు. ఎలాగా బళ్లో మాష్టారు దూరాన్నే ఆ లెక్కల్లో మూటకట్టుకున్న డబ్బువల్ల ఏమీ ప్రయోజనం లేదని పదేపదిగా చెప్పారయ్యె. అంతేకాదు, దొంగలు దోచుకుపోయినా పోవచ్చునట. ఎవరయినా అప్పుడప్పుడు దొంగలు పడితె ఏమనుకుంటారనే భయమో ఈ విషయాలు తండ్రితో చెబుదామనుకున్నా ఆయనగారికి కోపం ముక్కున వుంటుంది గదా!

సరె, అనుకున్నంతా అయింది. అవతల వీధి పెద్దింటి కామందుగారింట్లో దొంగలు పడి, ఇంట్లోవాళ్ల గొంతులో గుడ్డలు కుక్కి ఇల్లంతా దోచుకుపోయారని మర్నాడు ఊరంతా ఒకటే హోరు. తాను తండ్రితో చెప్పడానికి ఇదే తగిన సమయం. "డబ్బు తెలివిగా పెట్టుబడి పెట్టడమంటే బంగారు గుడ్లు పెట్టే బాతును పెంచుకోవడం లాంటిది. మూట కట్టుకున్న డబ్బు ఎప్పుడూ పెరగదు నాన్నా." ఎలాగయితేనేం తెగించి తండ్రితో చెప్పేశాడు కొండయ్య. తండ్రికి కూడా తను చెప్పింది సబబుగానే తోచింది. ప్రాణమన్నా, డబ్బన్నా ఎవరికైనా తీపేకదా!

మీ పొదుపు ధనం జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికెట్లలో గాని, ఇతర పొదుపు ఉద్యమ సెక్యూరిటీలలో గాని పెట్టుబడి పెడితే ప్రభుత్వం హామీ వుంటుంది. పన్నులు లేకుండా వడ్డీ కిడుతుంది. అంతేకాకుండా జాతీయాభివృద్ధి కార్యక్రమాలు సత్వరంగా అమలుజరగడానికి అవసరమయ్యే సహాయం చేస్తున్నా సంతృప్తి కూడ మీకు లభిస్తుంది.

12-ఏళ్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికెట్లు
• పన్నులు లేకుండా సాలీనా 5.41% వడ్డీ
• రూ 5 మొదలు రు 5,000 వరకు వివిధ విలువల్లో ప్రతి పోస్టాఫీసులోనూ లభ్యమవుతాయి.
• ప్రభుత్వం హామీ ఇచ్చినవి.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు ఇతర ప్రభుత్వ సెక్యూరిటీలు:
10-ఏళ్ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికెట్లు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు

చిన్నమొత్తాలు పెద్దప్రయోజనాలు
నవభారత నిర్మాణానికి తోడ్పడండి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

ఇతర వివరాలకు: నాగపూరులోని నేషనల్ సేవింగ్సు కమీషనరుకు గాని, మీ రాష్ట్రానికి సంబంధించిన రీజనల్ సేవింగ్సు ఆఫీసరుకు గాని వ్రాయండి.

DA.57/381 TG

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparajuvari St. Nellore.